జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php




SNEHA MACS LTD Ph : 040-23233989
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED"
Regd. No. TS/ DCO/HYD/MACS/2017?314 Dt 30th May 2017
SNEHA GROUP OF ORGANISATIONS 20 YEARS CELEBRATIONS
స్నేహ పెన్షన్ స్కీమ్
చేరండి ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోండి
01 జనవరి 2021 నుండి 7 సం॥ల పాటు డిపాజిట్ చేసిన వారికి డబుల్ ఎమౌంట్ ఇవ్వబడును
సంవత్సరానికి 11% వడ్డీ ఇవ్వబడును మీ డిపాజిట్ లభించే వడ్డీ
రూ. 1,00,000/- రూ. 11,000/-
రూ. 5,00,000/- రూ. 55,000/-
రూ. 10,00,000/- రూ. 1,10,000/-
మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ళకు చదువకు, పెళ్ళికోసం కానుకగా మీ డిపాజిట్ 7 సం॥లకే రెట్టింపు (Double)
డాక్టర్ కె. శివభాగ్యారావు IRS, VRS చైర్మన్
ఎస్. రామకృష్ణ మ్యాక్స్ ప్రెసిడెంట్, సెల్: 9133312134



సంపుటి 16 సంచిక 142 విశాఖపట్నం బుధవారం 17 జనవరి 2024 8 పేజీలు వెల : 5.00


## ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలే

# ప్రజా సేవకులు: మోడీ



పాలసముద్రం : ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలే ప్రజా సేవకులని అభివర్ణించారు ప్రధాని మోడీ.. ఐఆర్ఎస్ అభ్యర్థుల శిక్షణ కోసం రూ 900కోట్లతో శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం పాలసముద్రం వద్ద నిర్మించిన నాసిన్ క్యాంపస్ ని ప్రధాని నేటి సాయంత్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ అబ్దుల్ నజీర్, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్, సీఎం జగన్, పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ముందుగా ప్రధాని అనంతరం సీఎం జగన్ తో కలిసి భవనాలను పరిశీలించారు. ఐఆర్ఎస్ కు ఎంపికైన అభ్యర్థులతో ప్రధాని మోడీ ముఖాముఖిగా మాట్లాడారు..

అనంతరం ఏర్పాటు చేసిన సభలో మోడీ ప్రసంగిస్తూ.. చారిత్రక ప్రదేశంలో నాసిన్ ఏర్పాటు చేయడం సంతోషకరమని అన్నారు. నాసిన్‌ను ప్రారంభించడం ఆనందకరంగా ఉందని తెలిపారు. అయోధ్యలో రాముడి ప్రాణప్రతిష్ట కోసం 11 రోజుల అనుష్టానం చేస్తున్నట్లు చెప్పారు. మరోవైపు.. పుట్టపర్తి సత్యసాయిబాబ జన్మస్థలం.. లేపాక్షిలో వీరభద్ర మందిరం దర్శించుకోవడం ఆనందంగా ఉందని ప్రధాని తెలిపారు. రామరాజ్య భావన నిజమైన భావన అని మహాత్మాగాంధీ చెప్పారని అన్నారు. గతంలో పన్నుల విధానం అర్థమయ్యేది కాదని.. జీఎస్టీ తీసుకువచ్చి పన్నులను సరళతరం చేశామన్నారు ప్రధాని. ప్రజల నుంచి వచ్చిన పన్నులు వారి సంక్షేమానికే వాడాలని.. ఇదే రామరాజ్య సందేశమని ప్రధాని తెలిపారు.

కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ.. నాసిన్ కేంద్రం ఏపీలో ఏర్పాటు చేయడం సంతోషకరమని తెలిపారు. మోడీ బిజీ షెడ్యూల్ లో కూడా ఏపీకి వచ్చి.. నాసిన్ భవనాలను జాతికి అంకితం చేయడం అదృష్టమని అన్నారు. 2014లో అప్పటి ప్రభుత్వం.. ప్రస్తుత ప్రభుత్వం నాసిన్ కేంద్రం ఏర్పాటుకు మంచి సహకారం అందించారని ఆర్థిక మంత్రి ప్రశంసించారు.

# ఆల్ తెలుగు ప్రజా పార్టీ

## తరపున పోటీ చేసే అభ్యర్థులు...



విజయవాడ(ప్రజాపాలన ప్రతినిధి): ప్రతీ కుటుంబాన్ని లక్షలాధికారులను చేయడమే కాకుండా, బీసీ ని ముఖ్యమంత్రి చేయడం తో పాటు అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం 12 గ్యారెంటీలను తన మేనిఫెస్టో లో పొందుపరిచిన ఆల్ తెలుగు ప్రజా పార్టీ రానున్న ఎన్నికల లో పోటీ చేసే అభ్యర్థులను ప్రకటించింది. ఈ సందర్భంగా పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు నేరెళ్ల కోటేశ్వరరావు ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన తెలిపిన వివరాల ప్రకారం పార్టీ జాతీయ అధ్యక్షులు డాక్టర్. కటికల శివ భాగ్యారావు ఆదేశాల ప్రకారం అసెంబ్లీ నియోజకవర్గాలకు పోటీ చేయు అభ్యర్థులను ప్రకటించారు. ఈ నాయకులు 10 ఆశయాలు, 9 ప్రగతి వరాలు, 12 గ్యారెంటీలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ఏటీపీ పార్టీ ఆయా నియోజకవర్గాలలో విజయ డంఖా మ్రోగించేలా కృషి చేస్తారని ఆయన తెలిపారు.

అభ్యర్థుల వివరాలు..

షేక్. కమర్జహా, గుంటూరు ఈస్ట్, నందికొల్ల కైలాసపతి, భీమిలి, చింతల కృష్ణ, విజయవాడ ఈస్ట్, ముండ్లపా టి పిచ్చయ్య, బద్వేలు, బి.సి. రెడ్డప్ప పీలేరు, డి.కె.వి ప్రకాష్ బీమవరం,

### ఆల్ తెలుగు ప్రజాపార్టీ ఉత్తరాంధ్ర అధ్యక్షుడిగా మారిశెట్టి వివి రామచంద్రరావు...

ఏటీపీ పార్టీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కటికల శివ భాగ్యారావు ఆదేశాల మేరకు పార్టీ ఉత్తరాంధ్ర అధ్యక్షుడిగా మారిశెట్టి వివి రామచంద్రరావు ను నియమిస్తున్నట్లు నేరెళ్ల కోటేశ్వరరావు తెలిపారు. మారిశెట్టి వివి రామచంద్రరావు ఉత్తరాంధ్ర ప్రతీ జిల్లాలోని పరిశీలకుల సమన్వయంతో అన్ని జిల్లాల అధ్యక్షుల నియామకం చేపట్టి గడప గడపకు ఆల్ తెలుగు ప్రజాపార్టీ మేనిఫెస్టో ను 12 గ్యారెంటీలను తీసుకెళ్లాలని , పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లే గురుతర బాధ్యత తీసుకోవాలని ఆయన తెలిపారు.

# ఏపీ కాంగ్రెస్ చీఫ్‌గా వైఎస్ షర్మిల



ఢిల్లీ: ఏపీ పీసీసీ అధ్యక్షురాలిగా వైఎస్ షర్మిల నియమితులయ్యారు. ఈ మేరకు కాంగ్రెస్ అధిష్ఠానం ప్రకటించింది. ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని తెలిపింది. ఇప్పటి వరకు రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడిగా పనిచేసిన గిడుగు రుద్రరాజు నిన్ననే ఆ పదవికి రాజీనామా చేశారు.. అయన స్థానంలో ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన షర్మిలకు పగ్గాలు అప్పగించారు.. ఇక గిడుగు రుద్రరాజును సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడిగా నియమించింది. ఈ మేరకు ఒక ప్రకటనను కాంగ్రెస్ పార్టీ విడుదల చేసింది..

**ఎపిలో కాంగ్రెస్ కు పూర్వ వైభవం తీసుకొస్తా.. షర్మిల**

ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన వైఎస్ షర్మిల ను ఏపీ కాంగ్రెస్ చీఫ్ గా నియమిస్తూ కాంగ్రెస్ హైకమాండ్ ప్రకటన విడుదల చేసింది. దీనిపై షర్మిల స్పందించారు. "ఏపీ కాంగ్రెస్ అధ్యక్ష పదవిని అప్పగించడం ద్వారా నాపై నమ్మకం ఉంచిన ఖర్గే గారికి, సోనియా గాంధీ గారికి, రాహుల్ గాంధీ గారికి, కేసీ వేణుగోపాల్ గారికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. ఏపీలో కాంగ్రెస్ పార్టీకి పునర్ వైభవం అందించేలా పూర్తి నిబద్ధతతో, చిత్తశుద్ధితో, విధేయతతో పనిచేస్తానని హామీ ఇస్తున్నాను. ఈ సందర్భంగా నేను మాణికం ఠాగూర్ గారికి ధన్యవాదాలు తెలుపు కుంటున్నాను. ప్రతి ఒక్క కాంగ్రెస్ సైనికుడితో కలిసి చేయి చేయి కలిపి పనిచేసేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. అంతేకాదు, మాజీ పీసీసీ చీఫ్ గిడుగు రుద్రరాజు గారు, రాష్ట్రంలోని ఇతర కాంగ్రెస్ నేతలందరి మద్దతును కోరుకుంటున్నాను. వారందరి సహకారంతో నిర్దేశిత లక్ష్యాలను అందుకునేలా పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తాను" అంటూ షర్మిల ట్వీట్ చేశారు.

# చంద్రబాబు క్వాష్ పిటిషన్ తీర్పు పై

### త్రిసభ్య ధర్మాసనానికి పంపాలని నిర్ణయం

న్యూఢిల్లీ: టిడిపి అధినేత చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. దీనిపై ద్విసభ్య ధర్మాసనంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. దీంతో త్రిసభ్య ధర్మాసనానికి పిటిషన్‌ను పంపమని సీజేఐకి నివేదిస్తామని న్యాయమూర్తులు జస్టిస్ అనిరుద్ధబోస్, జస్టిస్ బేలా ఎం.త్రివేది తెలిపారు. అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 17-ఎ కింద గవర్నర్ నుంచి ముందస్తు అనుమతి తీసుకోకుండా ఏపీ సీఐడీ తనపై నమోదు చేసిన స్కిల్ డెవలప్‌మెంట్ కేసును కొట్టేయాలంటూ సుప్రీంలో చంద్రబాబు స్పెషల్ లీవ్ పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. ధర్మాసనం విచారించి అక్టోబరు 17న తీర్పును రిజర్వ్ చేసింది. తాజాగా తీర్పు వెలువరించారు. ఈ ఇద్దరు బెంచ్ లో ఉన్న న్యాయమూర్తులు వేర్వేరు అభిప్రాయాలు వ్యక్తం చేశారు.. జస్టిస్ అనిరుద్ధబోస్ ఈ కేసులో 17 ఎ వర్తిస్తుందని తీర్పు ఇవ్వగా, మరో న్యాయమూర్తి త్రివేది ఈ సెక్షన్ వర్తించదని పేర్కొన్నారు.. తీర్పులో భిన్నాభిప్రాయాలు వ్యక్తం కావడంతో త్రిసభ్య ధర్మసనానికి పంపాలని ప్రధాన న్యాయమూర్తి నివేదించారు..


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్
SNEHA MACS
PAY BACK TO SOCIETY SNEHA CLUB
(Regd. No.AMC/VSP/DCO/2008/2446 Dated 07-03-2008)
SNEHA GROUP OF ORGANISATIONS SNEHA CLUB 23 YEARS CELEBRATIONS
BENEFITS
- Safe and confidential
- High rate of Interest On Deposits
- No Income Tax deduction on Interest Payment
- Financial growth to all
- Support Your Business
- Easy Sanction of loan to share holders
- Dividend paid to the Share holders (since 10 Years)

Schedule of Interest Rates on Fixed & R.D.Accounts

| Term | | General | Senior Citizens |
|---|---|---|---|
| 91 Days | - 179 Days | 8.25% | 8.75% |
| 180 Days | - 1 Year | 9.25% | 9.75% |
| 1Year | - 2 Years | 10.25% | 10.50% |
| 2 Years | - 3 Years | 10.50% | 10.75% |
| 3 Years | - 5 Years | 11.00% | 11.50% |
| Above 5 Years | | 12.00% | 12.50% |
| Saving Bank A/C | | 5.00% | 5.00% |
| Recurring deposit | | 6.00% | 6.50% |

Money Multiplier Scheme
Your valuable money is Double in 7 Years
Minimum 10,000/- and above
SPS
సంవత్సరానికి 11.00%వడ్డీ ఇవ్వబడును. మీ డిపాజిట్ పై లభించే వడ్డీ
రూ. 1,00,000/- రూ. 11,000/-
రూ. 5,00,000/- రూ. 55.000/-
రూ. 10,00,000/- రూ. 1,10,000/- *షరతులు వర్తిస్తాయి
ఆంధ్రప్రదేశ్ : విశాఖపట్నం : 0891-2791205,9246663046,7660027696 చింతలపూడి : 7660027675
తెలంగాణ : హైదరాబాద్ : 040-23233989, 7660027682 పొన్నూరు : 9618444604
ఆంధ్రప్రదేశ్ : డోర్.నెం.50-61-3, సీతంపేట, రాజేంద్రనగర్, విశాఖపట్నం-530016
తెలంగాణ : డోర్.నెం. 6-29÷3,మూడవ అంతస్తు , దౌలత్‌ప్లాజ, లక్డీకాపూల్, హైదరాబాద్-500 004.
E-mail:snehamacsltd@gmail.com


## 19న అంబేద్కర్ విగ్రహావిష్కరణ

**విజయవాడకు తరలిరండి**



కడప : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహం, స్మృతివనం ప్రారంభోత్సవానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుముడి విక్టర్ ప్రసాద్ పిలుపునిచ్చారు. మంగళవారం కడప ఆర్ అండ్ బి అతిథి గృహంలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో కనీవిని ఎరుగని విధంగా చరిత్రాత్మకమైన స్వరాజ్ మైదానంలో 20 ఎకరాలలో 400 కోట్ల రూపాయలతో 125 అడుగుల ఎత్తు ఉన్న డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఈనెల 19న రాష్ట్ర ముఖ్యమంత్రి ఆవిష్కరిస్తారన్నారు. విగ్రహంతో పాటు 3,000 మంది కూర్చునే మల్టీ కన్వెన్షన్ హాల్, ఓపెన్ థియేటర్, లైబ్రరీ, ధ్యానం కోసం ప్రత్యేక హాల్, , గ్రీనరి ఏర్పాటు చేసి అద్భుతమైన కళాఖండంగా ప్రభుత్వం తీర్చిదిద్దిందన్నారు. అంబేద్కర్ అందించిన రాజ్యాంగంతోనే దేశంలో ప్రజలు స్వేచ్ఛగా, సమానత్వంగా ఉన్నారని, ప్రపంచంలో అంబేద్కర్ స్థానం ఎంతో గొప్పదని, ఆయన మహోన్నత వ్యక్తి అన్నారు. అంబేద్కర్ అందరివాడు అన్నారు. పార్టీలకు, కులాలకు, మతాలకు, అతీతంగా ఈ విగ్రహావిష్కరణలో ప్రతి ఒక్కరు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సోషల్ వెల్ఫేర్ డిడి సరస్వతి, సమాచార శాఖ సహాయ సంచాలకులు వేణుగోపాల్ రెడ్డి, సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## 22న కాళీ పూజ చేస్తా: సీఎం మమతా బెనర్జీ



కోల్‌కతా: ఈనెల 22వ తేదీన కోల్‌కతాలోని కాళీమందిర్‌లో ప్రత్యేక పూజలు చేయనున్నట్లు ఆ రాష్ట్ర సీఎం మమతా బెనర్జీ తెలిపారు. కాళీ మందిర్‌లో పూజలు చేసిన తర్వాత.. అక్కడ నుంచి ఓ భారీ ర్యాలీ తీయనున్నట్లు ఆమె చెప్పారు. హజ్రా నుంచి పార్క్ సర్కస్ మైదానం వరకు సర్వమత ర్యాలీ ఉంటుందని సీఎం మమతా బెనర్జీ తెలిపారు. ఆలయాలు, చర్చిలు, గురుద్వారాలను కవర్ చేస్తూ ఆ ర్యాలీ తీయనున్నట్లు ఆమె వెల్లడించారు. ఆ ర్యాలీలో పాల్గొనేందుకు అందర్నీ ఆహ్వానిస్తున్నట్లు మమతా బెనర్జీ చెప్పారు. ఆ రోజున తమ పార్టీకి చెందిన ప్రతి సభ్యుడు ప్రతి జిల్లాలోనూ మధ్యాహ్నం 3 గంటలకు ర్యాలీలు తీయనున్నట్లు సీఎం బెనర్జీ తెలిపారు. జనవరి 22వ తేదీన ప్రధాని మోదీ.. అయోధ్యలో జరగనున్న రామాలయ ప్రతిష్టానలో పాల్గొననున్న విషయం తెలిసిందే.

# గాజాలో అమానవీయతకు 100 రోజులు

- యుద్ధం మధ్యప్రాచ్యం అంతటా వ్యాపించింది
- లెబనాన్, ఇరాన్, యెమెన్లలో దాడులు
- ఎర్ర సముద్రం కూడా రణరంగంగా మారింది
- గాజాలో ప్రతి గంటకు 10 మంది చనిపోతున్నారు.లక్షలాది మంది నిరాశ్రయులయ్యారు



గాజాలో ఇజ్రాయిల్ జరిపిన క్షిపణి దాడుల్లో ధ్వంసమైన జబాలియా శరణార్థి శిబిరం.. అంతులేని దుఃఖంతో తలపట్టుకున్న పాలస్తీనియన్ పౌరుడు

గాజా : గాజా సామూహిక సమాధిగా మారి ఆదివారానికి సరిగ్గా100 రోజులు. ఇది ఈ శతాబ్దపు అత్యంత అమానవీయ చర్య. ఈ వంద రోజుల్లో 24వేల మంది దాకా పాలస్తీనీయులు చనిపోయారు. మరో 60,000 మంది దాకా క్షతగాత్రులయ్యారు. చనిపోయినవారిలో ఎక్కువ భాగం అభం శుభం తెలియని పిల్లలు, మహిళలే. ఆసుపత్రులు, క్రైస్తవ, ముస్లిం ప్రార్థనా స్థలాలను ధ్వంసం చేస్తూ యుద్ధ నేరాలకు పాల్పడుతున్న ఇజ్రాయెల్.. తాము గాజా నుంచి ఉపసంహరించుకునేందుకు సిద్ధంగా లేమని అంతర్జాతీయ న్యాయస్థానం ఎదుట చెప్పింది. అక్టోబర్ 7న హమాస్ దాడిని సాకుగా చూపి ఇజ్రాయెల్ ఏకపక్షంగా చేపట్టిన దురాక్రమణపూరిత దాడులు సాగిస్తోంది. గాజాలో రక్తపుటేరులు పారిస్తోంది. యూదు ఉన్మాది నెతన్యాహు ఈ యుద్ధాన్ని ఆత్మ రక్షణ చర్యగా పేర్కొన్నారు. ఇజ్రాయిల్ ను యుద్ధ నేరస్తునిగా ప్రకటించాలని దక్షిణాఫ్రికా అంతర్జాతీయ న్యాయస్థానంలో పిటిషన్ వేసింది. 76 ఏళ్లుగా పాలస్తీనా ప్రజలు ఇజ్రాయిల్ దాష్టీకాలకు, దురాక్రమణలకు గురవుతూనే ఉన్నారని దక్షిణాఫ్రికా ఆ పిటిషన్లో పేర్కొంది.

21వ శతాబ్దపు అత్యంత దారుణమైన మారణహోమానికి గాజా నగరం ప్రత్యక్ష సాక్షిగా నిలిచింది. జియోనిస్ట్ రాబందులు రక్తదాహంతో తిరుగుతున్నాయి. అ మెరికా ఈ రాబందులకు అన్ని రకాల మద్దతు ఇస్తున్నది. పశ్చిమ దేశాలు అండ చూసుకునే ఇజ్రాయిల్ ఇష్టానుసారంగా చెలరేగిపోతోంది. రాక్షస దాడులను యథేచ్ఛగా సాగిస్తోంది.. గాజాలో కాల్పుల విరమణకు అంతర్జాతీయ సమాజం ముక్త కంఠంతో చేస్తున్న డిమాండ్ను యుద్ధోన్మాది నెతన్యాహు బేఖాతరు చేస్తున్నాడు. మధ్యప్రాచ్యం అంతటికీ విస్తరిస్తోంది. లెబనాన్, ఇరాన్, యెమెన్లపై సామ్రాజ్యవాద అమెరికా, బ్రిటన్ తాజాగా వైమానిక దాడులకు దిగాయి. ఎప్పుడూ ప్రశాంతంగా ఉండే ఎర్ర సముద్రం , హిందూ మహాసముద్రం కూడా రణరంగంగా మారాయి. ఇరాన్ మద్దతుతో యెమెన్ హౌతీలు ఎర్ర సముద్రంలో ఇజ్రాయెల్ అనుబంధ నౌకలపై దాడి చేశారు. యెమెన్లోని హౌతీ స్థావరాలపై అమెరికా, బ్రిటన్ శుక్రవారం పెద్దయెత్తున వైమానిక దాడులు ప్రారంభించాయి.ఇది ముందు ఎటువంటి మలుపు

## నాగిశెట్టి పల్లె గ్రామంలో మూడు రోజుల సంక్రాంతి గొబ్బెమ్మ పండగ సంబరాలు



బ్రహ్మంగారిమఠం ప్రజాపాలన ప్రతినిధి:కడప జిల్లా బ్రహ్మంగారిమఠం మండలం నాగిశెట్టిపల్లె గ్రామంలో సోమవారం మూడు రోజుల సంక్రాంతి సంబరాలు స్థానిక సర్పంచ్ వాకమళ్ళ అనంతరెడ్డి ఉపసర్పంచ్ పోతులు వీరయ్య వైసిపి నాయకులు పంగా మధుసూదన్ రెడ్డి, వాకమల్ల నరసింహారెడ్డి, ఆధ్వర్యంలో ఘనంగా ముగిశాయి, గ్రామంలోని మహిళలు గొబ్బెమ్మ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, సంక్రాంతి పండగ సందర్భంగా నాగిశెట్టిపల్లి గ్రామంలో మహిళలందరూ స్థానిక రామాలయం వద్దకు చేరి గొబ్బెమ్మకు ప్రత్యేక పూజలు చేశారు, గొబ్బెమ్మ ఆటపాటలతో కోలాటం తో ఘనంగా నిర్వహించారు, మహిళల ఆటపాటల నృత్యాలు లతో గ్రామంలోని ప్రజలు ఆకర్షితులయ్యారు, అనంతరం నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా సర్పంచ్ అనంతరెడ్డి మాట్లాడుతూ.. గ్రామంలో ఎన్నో ఏళ్లుగా ఆచారంగా వస్తున్న గొబ్బెమ్మ పండుగతో పాడిపంటలు అభివృద్ధి చెంది ప్రజలంతా సుఖ సంతోషాలతో మెలుగుతారని ప్రతి ఏటా నిర్వహిస్తున్నామన్నారు, ఈ కార్యక్రమంలో బ్రహ్మంగారిమఠం పోలీస్ సిబ్బంది శ్రీనివాసులు రెడ్డి,నాగిశెట్టిపల్లె సచివాలయ కన్వీనర్ సుభాష్ చంద్ర రెడ్డి, వాకమల్ల పెద్ద ఓబుల్ రెడ్డి, ఆరేళ్ల బంగారయ్య, ఆనంగి సుబ్బయ్య, రేవూరి వెంకటసుబ్బయ్య (డీలర్) ఆరేళ్ల వీరయ్య, ఆనంగి వెంకటేశ్వర్లు, రేవూరి వెంకటయ్య, ఆరేళ్ల వీర రాఘవ, వాకమల్ల విజయసింహారెడ్డి, బూరెపల్లి సుబ్బరాయుడు, రేవూరి వెంకటేశ్వర్లు, మచ్చ శివ, నాలి బాలాజీ, రేవూరి సురేష్, వినయ్, ఆరేళ్ల వీర మురళి, మచ్చ సాంబయ్య, రేవూరి చిన్న వెంకటసుబ్బయ్య, పంగా ఇంద్రసేనారెడ్డి (వాలంటీర్), గొర్రె సుధాకర్, ఆనంగి వెంకటరమణ, ఆరేళ్ల శంకర్, పంగా సుబ్బయ్య, గ్రామ పెద్దలు ప్రజలు, పాల్గొన్నారు

## 19న సిఎం జగన్ ప్రారంభించనున్న "అంబేద్కర్ స్మృతివనం"



గుడ్లవల్లేరు ప్రజాపాలన : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన "సామాజిక న్యాయ శిల్పం అంబేద్కర్ స్మృతివనం" ను ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈ నెల 19న ప్రారంభించనున్నారని, మాజీమంత్రి, గుడివాడ ఎంఎల్ఏ కొడాలి శ్రీవెంకటేశ్వరావు (నాని) కోరారు. జన హృదయనేత వైఎస్సార్ వలే డాక్టర్ అంబేద్కర్ ఆశయాలే స్ఫూర్తిగా తనదైన శైలిలో సమగ్ర సామాజిక న్యాయ విధానాలపై దృష్టి సారించి వివక్షకు తావులేకుండా అర్హులైన ప్రతి పేదకు చేరేలా వైఎస్ జగన్ సంక్షేమ పాలన చేస్తున్నారన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వారసత్వానికి న్యాయం చేయడంలో గత ప్రభుత్వాలన్నీ విఫలం అయ్యాయని, ఆయన వారసత్వాన్ని నిలబెట్టేలా, విజయవాడ నడిబొడ్డున 19.4 ఎకరాల్లో 404 కోట్ల రూపాయలతో 81 అడుగుల ఎత్తైన పీఠంపై భారత రాజ్యాంగ రూపశిల్పి, ఆత్మగౌరవ ప్రతీక అంబేద్కర్ మహనీయుని 125 అడుగుల విగ్రహం, 2 వేల మంది కూర్చునే అత్యాధునిక సమావేశ మందిరం, డిజిటల్ లైబ్రరీలతో కూడిన "అంబేద్కర్ స్మృతివనం" ను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్మించారని కొడాలి నాని అన్నారు. దళిత, బడుగు, బలహీన వర్గాల ప్రజలందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని గుడ్లవల్లేరు మండల ఎంపిపి కొడాలి సురేష్, యూత్ అధ్యక్షుడు గుదే రవి, వైఎస్సార్సీపీ నాయకులు పెనుమాల రంగారావు, చలమయ్య, కొడాలి సుధాకర్, మేకల అనిల్, చేబత్తిన నాని తదితరులు కోరారు.

# పండగపూటా పస్తులు!

- 'ఉపాధి' కార్మికులకు మూడు నెలలుగా అందని డబ్బులు
- రాష్ట్ర వ్యాప్తంగా రూ.1,000 కోట్ల బకాయిలు
- నిధుల విడుదలలో కేంద్రం తీవ్ర నిర్లక్ష్యం



ఉపాధి పనులు చేస్తున్న కార్మికులు (ఫైల్ ఫొటో)

శ్రీకాకుళం, ప్రజాపాలన ప్రతినిధి:

ఉపాధి కార్మికులు పండగపూటా పస్తులుండాల్సి వచ్చింది. చేసిన పనికి మూడు నెలలుగా వారికి వేతనం అందలేదు. భోగి, సంక్రాంతి పండగకు ముందైనా అందుతుందని ఆశించిన వారికి నిరాశే ఎదురైంది. కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయలేదు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఖరీఫ్ సీజన్లో కరువు పరిస్థితులు తలెత్తడంతో వ్యవసాయ పనులు అంతగా దొరకలేదు. రబీలోనూ అవే పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో, చాలామంది ఉపాధి హామీ పనులకు వెళ్లారు. మూడు నెలలుగా ఉపాధి డబ్బులు అందక తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారు. ఏం తినాలి? ఎలా బతకాలంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద రాష్ట్ర వ్యాప్తంగా 68,15,751 కుటుంబాలు రిజిస్టరయ్యాయి. 49,22,340 కుటుంబాలకు ప్రభుత్వం ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు పని కల్పించింది. పనుల కోసం వ్యక్తిగతంగా 1,19,40,068 మంది రిజిస్టర్ కాగా, 82,40,494 మందికి పని లభించింది. ఉపాధి కార్మికులకు వేతనాన్ని రెండు రకాలుగా చెల్లిస్తున్నారు. చెరువులు, కాలువలు వంటి పనులు చేసిన వారికి చెల్లించే డబ్బులను వేజ్ పేమెంట్గా పరిగణిస్తారు. ఆర్బికె, సచివాలయాలు, గోకులాలు, రోడ్లు వంటి పనులకు మెటీరియల్ వేజస్గా చెల్లిస్తారు. ఈ రెండు కేటగిరిల్లోనూ పెద్ద ఎత్తున బకాయిలు ఉన్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు రూ.1,000 కోట్లపైనే పెండింగ్ ఉన్నట్లు జిల్లా నీటి యాజమాన్య అధికారి తెలిపారు. శ్రీకాకుళం జిల్లాలో మెటీరియల్ కాంపొనెంట్ కూలి డబ్బులు రూ.20.36 కోట్లు, వేజ్ కాంపొనెంట్ కింద రావాల్సిన డబ్బులు రూ.31.51 కోట్లు పెండింగ్ ఉన్నాయి. మెటీరియల్ కాంపొనెంట్ నిధులతో చేపట్టిన పనులకు గతేడాది అక్టోబర్ 18 వరకు, వేజ్ పేమెంట్లకు సంబంధించి గతేడాది నవంబర్ 12 వరకు కూలీలకు చెల్లింపు జరిగింది. ఆ తర్వాత చేసిన పనులకు డబ్బులు అందలేదు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి నిధులను ఇతర పథకాలకు వాడుకోవడంతో కార్మికులకు సకాలంలో డబ్బులు అందడం లేదంటూ చెల్లింపుల బాధ్యత కేంద్ర ప్రభుత్వం తీసుకుంది. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వమే చెల్లింపుల్లో తీవ్ర జాప్యం చేయడంతో కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పని చేసిన డబ్బులతోనే కుటుంబాలను నెట్టుకొచ్చే వారే అధిక శాతం మంది ఉన్నారు. డబ్బులు అందక అయిన కాడికి అప్పులు చేస్తున్నారు. గ్రామాల్లో కిరాణా దుకాణాల వద్ద అప్పు చేసి సరుకులు తెచ్చుకుంటున్నారు. అప్పు పుట్టని వారు పస్తులు ఉంటున్నారు.

### అప్పు చేసి సరుకులు

గతేడాది అక్టోబర్లో ఉపాధి పనికి వెళ్లాను. వారానికి రూ.1,400 చొప్పున నాలుగు వారాల డబ్బులు రావాలి. అధికారులను అడిగితే ఇదిగో... అదిగో అంటున్నారు. గ్రామంలో తెలిసిన వారి దగ్గర అప్పు చేసి సరుకులు తెచ్చుకుంటున్నాం.

-కల్లేపల్లి దుర్గారావు, తిమడాం గ్రామం

### పండగ ముందైనా ఇస్తారనుకున్నాను

గత నెల మొదటి వారంలో ఉపాధి పనికి వెళ్లాను. వారానికి రూ.1200 చొప్పున ఐదు వారాల డబ్బులు రావాలి. పండగ ముందైనా డబ్బులు పడతాయని ఆశగా చూశాను. డబ్బులు పడకపోవడంతో పండగ పూట కూడా పస్తు ఉండాల్సి వచ్చింది.

- కె.రాజాబాబు, తిమడాం (శ్రీకాకుళం జిల్లా)

## చంద్రబాబు సభకు కదలిరండి : వెనిగండ్ల రాము



గుడ్లవల్లేరు ప్రజాపాలన : గుడివాడలో ఈ నెల 18న జరిగే చంద్రబాబు "రా... కదలిరా" సభకు 27 ఎకరాల్లో ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నామని, గుడివాడ పసుపు వర్ణమైపోతుందని గుడివాడ టిడిపి ఇన్ఛార్జ్ వెనిగండ్ల రాము పేర్కొన్నారు. అన్న ఎన్టీఆర్ కు ఘన నివాళులర్పించేలా ఆయన వర్ధంతి రోజు నిర్వహించే గుడివాడ సభలో పాల్గొనేందుకు కార్యకర్తలతో పాటు ప్రజలు ఉత్సాహం చూపుతున్నారని, జగన్ రెడ్డి అరాచక పాలనకు చరమగీతం పాడేందుకు, చంద్రబాబుకు మద్దతు ఇచ్చేందుకు అన్ని వర్గాల ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు వెనిగండ్ల. అలాగే గుడివాడ సభను దీటుగా నిర్వహించేందుకు, గుడివాడ ప్రజల సత్తా చాటేందుకు మాజీమంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, మాజీ ఎంఎల్ఏ రావి వెంకటేశ్వరరావు, జనసేన నాయకుడు బూరగడ్డ శ్రీకాంత్, గుడ్లవల్లేరు మండల టిడిపి నాయకులతో కలసి మండలంలోని గ్రామాలన్నీ పర్యటిస్తూ, గుడ్లవల్లేరు మండల టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు సభను జయప్రదం చేయాలని కోరుతున్నామన్నారు.

# విద్యా ప్రదాత!

- సర్కారు బడి విస్తరణకు రూ.7 కోట్ల భూమి వితరణ



ఆడపిల్లల చదువు.. సమాజానికి ఎంతో అవసరం. ఆడపిల్లలు ఎంత చదివితే.. ఆ సమాజం అంత చైతన్యం చెందుతుంది. కుటుంబాలు అన్ని రంగాల్లోనూ సాధికారితను సాధిస్తాయి. ముఖ్యంగా ఆడపిల్లల బడిలో వసతుల లేమిని అనుభవించిన ఓ అమ్మ.. స్కూలు పిల్లల మౌలిక వసతుల కోసం ఆలోచించిం ది. కనీసం మరుగుదొడ్లు లేక.. సిగ్గుతో తలవంచుకుని మరుగు స్థలం కోసం తపించే ఆడపిల్లల మనోగతిని స్వయంగా అనుభవించి.. ఇక తన కళ్లెదుట ఆడపిల్లలు ఆందోళనగా సిగ్గుపడకూడదని.. ఆ పాఠశాల నిర్మాణానికి అవసరమైన రూ.7 కోట్ల విలువ చేసే ఎకరం భూమిని సర్కారుకు రాసిచ్చేసింది. తమిళనాడు మధురైలోని కోడిక్కుళానికి చెందిన అయిపురాణం అమ్మాళ్ ఓ బ్యాంకులో గుమస్తాగా పని చేస్తున్నారు. కోడిక్కుళంలోని ఒట్టకడై గ్రామ సమీపంలో ఆమెకు ఒక ఎకరం భూమి ఉంది. దాని విలువ రూ.7 కోట్లు.అక్కడే ఉన్న ఓ ప్రభుత్వ బాలికల పాఠశాల విస్తరణకు భూమి అవసరమైంది. పాఠశాలకు సమీపంలో తన పేరున ఉన్న ఎకరం భూమిని విరాళంగా ఇచ్చేశారు.రిజిస్ట్రార్ వద్దకు వెళ్లి తన భూమిని ప్రభుత్వం పేరు మీద రిజిస్ట్రేషన్ చేశారు. ఆ రిజిస్ట్రేషన్ పత్రాలను తమిళనాడు విద్యాశాఖ అధికారులకు అప్పగించారు.

### తమిళ సమాజానికి చిహ్నం..

### ప్రశంసించిన సీఎం స్టాలిన్

ఈ విషయం తెలుసుకున్న మధురై ఎంపీ ఎస్ వెంకటేశన్.. జనవరి 11న స్వయంగా కోడిక్కుళం వెళ్లి అయిపురాణం అమ్మాళ్ను కలిశారు. అందరూ తీసుకోవాలి అని అనుకునే వారే ఉంటారు.. కానీ ఇలా ఇవ్వాలి అని అనుకునే వాళ్లు మాత్రం కొంతమందే ఉంటారని ఎంపీ ఎస్ వెంకటేశన్.. అయిపురాణం అమ్మాళ్ పై ప్రశంసలు కురిపించారు.ప్రభుత్వ పాఠశాల కోసం కోట్ల విలువైన భూమిని ఇచ్చేసిన అయిపురా ణం అమ్మాళ్ పట్ల సర్వత్రా ప్రశంసలు వ్యక్తం అవుతున్నాయి. ఆమె చేసిన పనిని తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ ప్రశంసించారు. అయిపురా ణం అమ్మాళ్ దాతృత్వానికి గానూ ఈ ఏడాది గణతంత్ర దినోత్సవం (ఈ నెల 26న) ఆమెకు అవార్డు ఇవ్వనున్నట్లు సీఎం స్టాలిన్ స్వయంగా ఆదివారం ట్విటర్ వేదికగా తెలిపారు. వి ద్య అనేది అక్షర సంపద అని అయి పు రాణం అమ్మాళ్ విరాళం వేలాది మంది విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఎంతో ప్రయోజనకరమని సీఎం స్టాలిన్ పేర్కొ న్నా రు. ఆమె తమిళ సమాజానికి చిహ్నమని, విద్యా బోధన అత్యున్నత ధర్మమని.. గణతంత్ర దినోత్సం రోజున ప్రభుత్వం తరపున ప్రత్యేక అవార్డుతో సత్కరిస్తామని స్టాలిన్ ట్వీట్ చేశారు.



## స్మశాన వాటికకు సౌకర్యాలు కల్పించండి

కాశి నాయన మండలం ప్రజా పాలన ప్రతినిధి: శ్రీ అవధూత కాశి నాయన మండలంలోని వరికుంట్ల గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన స్మశాన వాటికకు గత ప్రభుత్వం ఒక ఎకరా 40 సెంట్లు భూమిని కేటాయించింది కానీ స్మశానానికి దహన సంస్కారాలకు వెళ్లేందుకు దారి లేదు పంట పొలాల్లో నుంచి వెళుతున్నప్పుడు ఆ ప్రాంత రైతులు ఆటంకం కలిగిస్తున్నారని సార్లు రైతులతో గొడవలు పడ్డామని దళితులు వాపోతున్నారు స్మశానానికి వెళ్లేందుకు మార్గాన్ని చూపించమని స్థానిక ఎమ్మార్వో ఎమ్మెల్సీ గోవిందరెడ్డికి జిల్లా కలెక్టర్ దృష్టికి పలుమార్లు తీసుకోవడం జరిగిందని తమ సమస్యకు పరిష్కారం ఇప్పటికి దొరకలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు స్మశానం చుట్టూ ప్రహరీ గోడ మంచినీటి బోరు ఏర్పాటు చేయాలని తమ సమస్యలు తీర్చాలని దళిత నాయకులు గ్రామస్తులు కోరుతున్నారు.

# గో సంరక్షణకు ₹250 కోట్లు

- ట్రస్ట్‌కు అందిన నిధులు
- వెల్లడించిన టీటీడీ చైర్మన్ భూమన



తిరుపతి, ప్రజాపాలన ప్రతినిధి:

సకల దేవతా స్వరూపాలైన గోవులను సంరక్షించడానికి టీటీడీ చేస్తున్న కృషికి స్పందనగాఇప్పటివరకు గోసంరక్షణ ట్రస్టుకు రూ. 250 కోట్లు నిధులు సమకూరినట్లు చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి వెల్లడించారు. కనుమ పండుగలో భాగంగా సానిక్ గోసంరక్షణశాలలో టీటీడీ ఆధ్వర్యంలో గోపూజా కార్యక్రమం జరిగింది. వేణుగోపాల స్వామి అలయంలో నిర్వహించిన గౌరిపూజ, తులసిపూజలో భూమన పాల్గొన్నారు. ఆ తర్వాత గజరాజులు, అశ్వాలు, వృషభాలు, గోవులకు పూజలు చేసి కర్పూర హారతులు సమర్పించారు. ఈ సందర్భంగా కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ .. గోవు గొప్పతనాన్ని భావితరాలకు అందించేందుకు గోపూజ చేపట్టినట్లు తెలిపారు.

**గోశాలల్లో 2,500కు పైగానే గోవులు..**

తిరుపతి, పలమనేరులోని గోశాలల్లో 2,500కు పైగా గోవులు ఉన్నట్లు చెప్పారు. తిరుమల శ్రీవారికి దేశీయ గో జాతుల పాల నుండి తీసిన వెన్నను సమర్పిస్తున్నట్లు చెప్పారు. శ్రీవారి ఉత్సవాలలో.. తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఉత్సవాల్లో.. స్థానిక ఆలయాలలో జరిగే ఉత్సవాల్లో కూడా గో శాలలోని ఏనుగులు, అశ్వాలు, వృషభాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయన్నారు. వేదాలు, పురాణాల్లో పేర్కొన్న విధంగా సకల దేవతాస్వరూపాలైన గోవులను ప్రతి ఒక్కరూ పరిరక్షించుకోవడానికి ప్రతిన బూనాలని పిలుపునిచ్చారు. తద్వారా మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలన్నారు.

## వైకాపా నుండి పలువురు టిడిపిలో చేరిక



గుడివాడ : గుడివాడ రూరల్ మండలం లింగవరం గ్రమానికి చెందిన వైకాపా నేతలు గాదిరెడ్డి చిరంజీవిరెడ్డి, గాదిరెడ్డిచినబాబులు వారి అనుచరులతో మంగళవారం టిడిపిలో చేరారు. స్థానిక బైపాస్‌రోడ్డులోని టిడిపి కార్యాలయంలో టిడిపి ఇన్‌చార్జి వెనిగండ్ల రాము వైకాపా నేతలకు టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ వెనిగండ్ల రాము విజయమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు మలిరెడ్డి ప్రభాకరరెడ్డి, కాటూరి యేసుపాదం, గోపాలస్వామి, మార్క్‌రాజు, రవిబాబు, రంగబాబు, నాగరాజు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



## 18 నుంచి వింగ్స్ ఇండియా

- ముస్తాబవుతున్న బేగంపేట
- నాలుగు రోజులపాటు ఎయిర్ షో

విమానయాన రంగానికి మరింత ఊతమిచ్చే ఉద్దేశంతో నిర్వహిస్తున్న 'వింగ్స్ ఇండియా కార్యక్రమానికి హైదరాబాద్‌లోని బేగంపేట విమానాశ్రయం ముస్తాబవుతోంది. ఈ నెల 18వ తేదీ నుంచి 21 వరకు వింగ్స్ ఇండియా ప్రదర్శన జరగనుంది. నాలుగు రోజుల పాటు నిర్వహించే ఈ ప్రదర్శనలో దేశ విదేశాలకు చెందిన అధునాతన విమానాలు వీక్షకులకు కనువిందు చేయనున్నాయి. విమానయానాన్ని ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు.. ఈ రంగానికి ఉన్న అవకాశాలపై వ్యాపారవేత్తలకు, అంకుర పరిశ్రమలకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

## సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు
# క్యాలెండర్ పండుగకు విశేష స్పందన

**ఎంజీ రోడ్డు లో సందడే సందడి**



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి : వినియోగదారులకు మెరుగైన సేవలను అందించడంలో ఎల్లవేళలా ముందుండే ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఐఓసీ) సంక్రాంతి పర్వదినాన విజయవాడ ఎంజీ రోడ్డు లోని పైలెట్ సర్వీస్ స్టేషన్ పెట్రోల్ బంక్ లో సోమవారం నిర్వహించిన క్యాలెండర్ పండుగకు విశేష స్పందన లభించింది. ఉదయం 10 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు జరిగిన ఈ పండుగలో దాదాపు 800 మంది వినియోగదారులు తమ తమ కుటుంబ సభ్యులతో తరలివచ్చి నిర్వాహకులు ఏర్పాటుచేసిన హరిదాసులు, గంగిరెద్దులతో ఎంతో హుషారుగా ఫోటోలు దిగి ఆపై తమ తమ ఫోటోలతో కూడిన 2024 సంవత్సరం కలర్ క్యాలెండర్ లను ఉచితంగా తమ వెంట తీసుకెళ్లారు. ఈ సందర్భంగా సంస్థ అధిపతి ఎం వి వి సత్యనారాయణ మాట్లాడుతూ గడిచిన తొమ్మిదేళ్లుగా ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వస్తున్నామని అలాగే ఏడాది మొత్తం ఇలా ఏదో ఒక శుభ సందర్భంలో అనేక అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు టెలికం సలహా కమిటీ ఉమ్మడి గుంటూరు జిల్లా సభ్యులు నిమ్మరాజు చలపతిరావు, ఎన్టీఆర్ జిల్లా సేల్స్ ఆఫీసర్ కే వరప్రసాద్, సంస్థ మేనేజర్ కే వెంకటప్పయ్య, ఐ ఓ సీ చీఫ్ డివిజనల్ రిటైల్ హెడ్ అనిల్ కుమార్, సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# తెనాలి సీటు పై టీడీపీ - జనసేన మధ్య వార్



తెనాలి: రాబోయే ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా బరిలోకి దిగుతున్న టీడీపీ-జనసేన కూటమికి కొత్త చిక్కులు వస్తున్నాయి. సీట్ల కేటాయింపుపై ఎలాంటి ప్రకటనలు రాకున్నా నేతల్లో మాత్రం టెన్షన్ నెలకొంది. ఈ క్రమంలో గుంటూరు జిల్లా తెనాలి టికెట్ ను ఆలపాటి రాజాకే కేటాయించాలని పార్టీ నేతలు డిమాండ్ చేస్తున్నారు. తెనాలి సీటును జనసేనకు ఇస్తే మూకుమ్మడి రాజీనామాలు చేస్తామని టీడీపీ నేతలు హెచ్చరిస్తున్నారు. ఈ మేరకు ఆలపాటి రాజాతో సమావేశమయ్యారు. పార్టీ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలన్న ఆలపాటి.. తొందరపడవద్దని పార్టీ నేతలకు సూచించారు.

# వైసీపీలో నాల్గవ లిస్ట్ టెన్షన్..

విజయవాడ, జనవరి 16, :2024 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల వైసీపీ హిట్ లిస్ట్ ఇప్పుడు ఉమ్మడి సిట్టింగ్ ఎమ్మెల్యేల్లో టెన్షన్ పుట్టిస్తోంది. 2019 ఎన్నికల్లో కుప్పం మినహా జిల్లా అంతటా వైసీపీ జెండాను ఎగరవేసిన అధికార పార్టీ, ఇప్పుడు వై నాట్ 175 అంటోంది. ఇందులో భాగంగానే అభ్యర్థుల ఎంపికలో ఆచితూచి వ్యవహరిస్తోంది. సర్వేలు, సామాజిక సమీకరణలు, బలాబలాలు పరిగణలోకి తీసుకుంటోంది వైసీపీ అధిష్టానం. ఇప్పటికే మూడు జాబితాలను విడుదల చేసిన వైసీపీ హై కమాండ్ నాలుగో లిస్ట్ పై కసరత్తు ప్రారంభించింది. వైసీపీ మూడో విడత జాబితా విడుదలతో కొన్ని నియోజకవర్గాల అభ్యర్థుల భవితవ్యం తెలిపోగా, మిగతా స్థానాల్లోని సిట్టింగ్ ఎమ్మెల్యేల్లో టెన్షన్ కొనసాగుతోంది. తిరుపతి పార్లమెంట్ తో పాటు ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని సత్యవేడు మదనపల్లి చిత్తూరు పూతలపట్టు నియోజకవర్గాలపై వైసీపీ అధిష్టానం క్లారిటీ ఇచ్చేసింది. తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తిని సత్యవేడు రిజర్వ్డ్ అసెంబ్లీ సమన్వయకర్తగా నియమించిన వైసీపీ అధిష్టానం సత్యవేడు సిట్టింగ్ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంను తిరుపతి పార్లమెంట్ ఇన్‌చార్జిగా ప్రకటించింది. ఇక చిత్తూరు సిట్టింగ్ ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు ను తప్పించి విజయానంద రెడ్డికి, మదనపల్లి సిట్టింగ్ ఎమ్మెల్యే నవాజ్ భాషను తప్పించి నిషార్ అహ్మద్ కు, పూతలపట్టు సిట్టింగ్ ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబును తప్పించి డాక్టర్ సునీల్ కుమార్ ను వైసీపీ అధిష్టానం సమన్వయకర్తలుగా చేసిందిఇక మిగతా నియోజకవర్గాలపై క్లారిటీ ఇవ్వని వైసీపీ అధిష్టానం సిట్టింగుల్లో టెన్షన్ పుట్టిస్తోంది. మంత్రులు, ఎమ్మెల్యేల్లో వైసీపీ నెక్స్ట్ జాబితా కలవర పెట్టిస్తోంది. పుంగనూరు నుంచి మంత్రి పెద్దిరెడ్డి, ఇక ఇప్పటికే ప్రకటించిన కుప్పం స్థానాలు మినహా అన్నిచోట్లా వైసీపీ ఎమ్మెల్యేల్లో గందరగోళం నెలకొంది. కుప్పం సమన్వయకర్తగా ఉన్న ఎమ్మెల్సీ భరత్‌కు ఏ ఢోకా లేకపోగా, ఇప్పటికే తిరుపతి సమన్వయకర్తగా భూమన అభినయ్, చంద్రగిరి సమన్వయకర్తగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్లను ప్రకటించిన అధిష్టానం, మిగతా వారిపై ఇప్పటిదాకా ఎలాంటి ప్రకటన చేయలేదు. దీంతో పేర్లను ప్రకటించేంతవరకు ఎమ్మెల్యేలు, మంత్రుల్లో టెన్షన్ వీడేలా లేదు. సిట్టింగ్ ఎమ్మెల్యేలు చింతల రామచంద్రారెడ్డి, వెంకటే గౌడ, బియ్యపు మధుసూదన్ రెడ్డి, పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి తోపాటు మంత్రులు ఆర్కే రోజా, నారాయణ స్వామి టికెట్ల విషయంలోనూ అయోమయం నెలకొంది. వైసీపీ రెండు రోజుల క్రితం విడుదల చేసిన మూడో జాబితాలో శ్రీకాళహస్తి సిట్టింగ్ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన రెడ్డి పేరు ఉంటుందని భావించినా జాబితాలో మాత్రం కనిపించలేదు. ఇక పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డి, తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి, పలమనేరు ఎమ్మెల్యే వెంకటే గౌడ విషయంలో మార్పులు ఉండకపోవచ్చన్న ప్రచారం జరుగుతున్నా వాళ్లని కంటిన్యూ చేస్తున్నట్లు వైసీపీ హై కమాండ్ ప్రకటన చేస్తే తప్ప టెన్షన్ వీడేటట్లు లేదు. మంత్రి ఆర్కే రోజా కూడా మూడోసారి పోటీకి వైసీపీ అధిష్టానం ఛాన్స్ ఇచ్చేలా కనిపిస్తుండగా, గంగాధర నెల్లూరు సిట్టింగ్ ఎమ్మెల్యే గా ఉన్న డిప్యూటీ సీఎం నారాయణ స్వామి విషయం ఇంకా దోబూచులాడుతూనే ఉంది. స్వామికి టికెట్ ఇవ్వద్దని ఆయన వ్యతిరేకవర్గం గట్టిగా పట్టుబడుతుండడంతో వైసీపీ పునరాలోచిస్తోంది. స్వామిని చిత్తూరు ఎంపీగా పంపాలా లేక నారాయణస్వామి కూతురు కృపాలక్ష్మిని గంగాధర నెల్లూరు సమన్వయకర్తను చేయాలా అన్నదానిపై కసరత్తు చేస్తోంది. సిట్టింగ్ ఎమ్మెల్యేల్లో కొందరి పనితీరు బాగా లేదన్న సర్వేలు, సామాజిక సమీకరణలు, క్యాడర్‌లో ఉన్న వ్యతిరేకతలను పరిగణలోకి తీసుకొని ఎక్సర్సైజ్ చేస్తున్న వైసీపీ హై కమాండ్ నో లాబింగ్ అన్నట్లు వ్యవహరిస్తుండడం సిట్టింగ్ లను కలవర పెట్టిస్తోంది. దీంతో ఎడతెగని పంచాయితీ కొనసాగుతోంది. వైసీపీ విడుదల చేసే 4వ జాబితాలో కొత్త ముఖాలు తెర మీదికి వస్తాయా లేక ఉన్న వాళ్ళకే ఛాన్స్ దక్కుతుందా అన్న విషయం తేలిపోనుండగా కట్టలు తెంచే ఉత్కంఠ సిట్టింగ్ ఎమ్మెల్యేల్లో టెన్షన్ పెంచుతోంది.

**వేటు తప్పదా**

సంక్రాంతి తర్వాత పూర్తి స్థాయిలో ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల ఎంపిక పూర్తి చేయాలనే పట్టుదలతో ఉంది వైసీపీ అధిష్టానం. ఈ నెల 17న లేదా 18న నాలుగో జాబితాను రిలీజ్ చేసే అవకాశం ఉంది. సర్వేల నివేదికల ద్వారా మరో 8 నియోజకవర్గాల్లో మార్పులు చేస్తూ నాలుగో జాబితాను రిలీజ్ చేయబోతున్నారని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. మార్కాపూరం (నాగార్జున రెడ్డి), గిద్దలూరు(అన్నా రాంబాబు), తిరువూరు(రక్షణ నిధి), గంగాధర నెల్లూరు(నారాయణ స్వామి), యలమంచిలి(కన్నా బాబు రాజు), సూళ్లూరుపేట (సంజీవయ్య), నందికొట్కూరు (తొగూరు ఆర్థర్), సింగనమల (జొన్నలగడ్డ పద్మావతి) నియోజక వర్గాల్లో ఇంఛార్జ్ లను మార్చబోతున్నట్లుగా తెలుస్తోంది. మార్కాపురంలో ఎమ్మెల్యే నాగార్జున రెడ్డికి కాకుండా జంకె వెంకట రెడ్డికి టికెట్ ఇవ్వాలని పార్టీ హైకమాండ్ భావిస్తోంది. తిరువూరులో రక్షణ నిధిని కాదని టీడీపీ నుంచి చేరిన స్వామి దాస్ కు టికెట్ ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. యలమంచిలిలో కన్నబాబు రాజును తప్పించి గుడివాడ అమర్నాథ్ ను బరిలో దింపే ఛాన్స్ ఉంది. ఇదే చివరి జాబితా అని వైసీపీ వర్గాలు భావిస్తున్నాయి. మిగిలిన వారంతా యధావిధిగా ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. వైసీపీ ఇంఛార్జీల మార్పునకు సంబంధించి కసరత్తు దాదాపుగా కొలిక్కి వచ్చింది. దాదాపు 60 అసెంబ్లీ స్థానాలకు సంబంధించి మార్పులు చేర్పులు చేయాలని జగన్ నిర్ణయించారు. ఆ దిశగా 50 అసెంబ్లీ స్థానాలకు సంబంధించి మార్పులు చేర్పులు ప్రకటించారు. మరో 8 స్థానాల్లో మార్పులకు సంబంధించి ప్రకటన సంక్రాంతి తర్వాత అంటే ఈ నెల 17న లేదా 18వ తేదీన ఉండబోతోందని సమాచారం. ఆ నియోజకవర్గాల ఇంఛార్జీలు, ప్రస్తుతం ఉన్న సిట్టింగ్ ఎమ్మెల్యేలతోనూ సంప్రదింపులు చేశారు జగన్. కొత్త వాళ్లు ఎవరు వస్తారు అనే క్లారిటీతో వైసీపీ అధిష్టానం ఉంది. ఇన్ని రోజులు పక్కన పెడుతూ వచ్చిన ప్రధానమైన నియోజకవర్గాలకు సంబంధించి క్లియరెన్స్ వచ్చినట్లు తెలుస్తోంది.

మార్కాపురం. ఇక్కడ సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న నాగార్జున రెడ్డిని తప్పించి జంకె వెంకటరెడ్డికి అవకాశం ఇవ్వనున్నారు. జంకె వెంకట రెడ్డి 2014 ఎన్నికల్లో వైసీపీ ఎమ్మెల్యేగా గెలిచారు. 2019 ఎన్నికల్లో మారిన సమీకరణాల నేపథ్యంలో సీఎం జగన్ వెంకటరెడ్డిని పక్కన పెట్టారు. ఇప్పుడు మరోసారి ఆయనకు టికెట్ ఇవ్వనున్నారు.

గిద్దలూరు.. సిట్టింగ్ ఎమ్మెల్యేగా అన్నా రాంబాబు ఉన్నారు. నేను ఎన్నికల్లో పోటీ చేయడం లేదు, రాజకీయాల్లో ఉండటం లేదు అని ఇప్పటికే ఆయన ప్రకటించారు. పార్టీ కోసం పని చేస్తాను తప్ప ఎన్నికల రాజకీయాల నుంచి పూర్తిగా తప్పుకుంటున్నా అని చెప్పారు. కాగా గిద్దలూరు స్థానం హాట్ టాపిక్ గా మారింది. సీనియర్ నేత బాలినేని శ్రీనివాస్ రెడ్డి తన వర్గానికి చెందిన వ్యక్తికే గిద్దలూరు టికెట్ ఇవ్వాలని ఆయన పట్టుబడుతున్నారు. గిద్దలూరికి ఎవరిని తీసుకొస్తారు అనేది హాట్ టాపిక్ అయ్యింది. దర్శి ఎమ్మెల్యేగా ఉన్న మద్దిశెట్టి వేణుగోపాల్ ని ఇప్పటికే అక్కడి నుంచి తప్పించారు. ఆయనను గిద్దలూరుకి పంపిస్తారా? లేదంటే.. సిద్ధా రాఘవయ్య కుమారుడికి అవకాశం ఇస్తారా? లేక బాలినేని శ్రీనివాస్ రెడ్డి సూచించిన వ్యక్తికే గిద్దలూరు టికెట్ ఇస్తారా? అన్నది తేలాల్సి ఉంది.

కృష్ణా జిల్లా తిరువూరు.. సిట్టింగ్ ఎమ్మెల్యే రక్షణ నిధిని తప్పించనున్నారని సమాచారం. ఇప్పటికే ఆయన పార్టీ కార్యక్రమాలకు, అధినాయకత్వానికి దూరంగా ఉన్నారు. 4 రోజుల క్రితం టీడీపీ నుంచి వైసీపీలో చేరిన స్వామి దాస్ కు తిరువూరు టికెట్ ఇవ్వనున్నారని తెలుస్తోంది. స్వామి దాస్ కేశినేని నాని వర్గీయుడు.

గంగాధర నెల్లూరు.. సిట్టింగ్ ఎమ్మెల్యే నారాయణ స్వామి. డిప్యూటీ సీఎం, ఎక్సైజ్ మంత్రి. ఆయన స్థానంలో ఆయన కూతురు కృపా లక్ష్మికి టికెట్ ఇచ్చే ఛాన్స్.

యలమంచిలి.. అనకాపల్లి సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న గుడివాడ అమర్నాథ్ కి యలమంచిలి టికెట్ ఇచ్చే ఛాన్స్.

సూళ్లూరుపేట.. సిట్టింగ్ ఎమ్మెల్యే సంజీవయ్య.. ఆయనను మార్చబోతున్నారు. కొత్త వారికి అవకాశం.

నందికొట్కూరు.. సిట్టింగ్ ఎమ్మెల్యే ఆర్థర్.. ఆయనను తప్పించబోతున్నారు.. బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డితో విభేదాలు. బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి ఎవరి పేరు చెబితే వారికే టికెట్ ఇచ్చే అవకాశం. నందికొట్కూరు ఎమ్మెల్యేగా ఆర్థర్ ఉన్నప్పటికీ.. ఆ నియోజకవర్గ ఇంఛార్జిగా బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి ఉన్నారు. ఆయన వర్గానికి చెందిన వారికే టికెట్ ఇచ్చే అవకాశం.

శింగనమల.. సిట్టింగ్ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి.. టికెట్ లేదని చెప్పేసిన జగన్.. కొత్త వారికి టికెట్ ఇచ్చే అవకాశం

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం


బుధవారం 17, జనవరి 2024

## తాళం తీసినవారే తంటా తెస్తున్నారు!

భారతీయ నాగరికత విశిష్ట గుణం వైవిధ్యత. భాషలు, మతాలు, సంస్కృతులు, నైసర్గికతలు బహుళమైనవి. వాటిని ఆలంబన చేసుకున్న సామాజిక సముదాయాలలో భిన్నత్వం బహుముఖీనమైనది. అయితే ఏదీ విడిగా ఉండదు. ఆదానప్రదానాలు నిరంతరం జరుగుతూ ఉంటాయి. ఈ ప్రక్రియ అవిచ్ఛన్నంగా సాగేందుకు తోడ్పడుతున్న శక్తి ఒకటి ఉన్నది. అదే కనుక లేనట్టయితే భారత్ చాలాకాలం క్రితమే పరస్పరం సంఘర్షించుకుంటున్న సామాజిక బృందాలు, జాతులుగా విచ్ఛిన్నమై వుండేది. ఏమిటా శక్తి? గురుదేవ్ రవీంద్రుడు శతాబ్దం క్రితమే దాని గురించి వివేచించారు. 1917లో 'జాతీయ వాదం'పై ఒక స్ఫూర్తిదాయక వ్యాసంలో ఆయన ఇలా రాశారు: 'భిన్న భిన్న జన సముదాయాలు కలసికట్టుగా ఉండగలిగే ఒక సామాజిక సమైక్యతను రూపొందించేందుకు భారత్ ఏ నాటినుంచో నానా ప్రయోగాలు చేస్తూ వస్తోంది. ఐక్యత పేరిట ఏ సామాజిక సముదాయ స్వేచ్ఛను కట్టడి చేయని సమైక్యత కోసం అన్వేషించింది. ఆ అన్వేషణ ఒక 'సామాజిక సమాఖ్య సంయుక్త రాజ్యాలు' (యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ ఎ సోషల్ ఫెడరేషన్)గా ఫలించింది. ఈ 'సమాఖ్య' ఉమ్మడి నామమే హిందూమతం. రవీంద్రుడు అభివర్ణించిన 'సామాజిక సమాఖ్య సంయుక్త రాజ్యాల' ప్రధాన ప్రతీకలలో శ్రీరామచంద్రుడు ఒకడు. హిందూ మత ఔన్నత్య పునరుద్ధరణకై అయోధ్యలో పునర్నిర్మించిన రామ మందిరాన్ని ఈ నెల 22న ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రారంభించనున్నారు. మార్క్సిస్టులు, ఇస్లామిస్టులు, అంబేద్కరైట్‌లు ఆ రామమందిరాన్ని వ్యతిరేకిస్తున్నారు. భారత జాతీయ మహా పురుషుడుగా రాముడిని గౌరవించేందుకు వారు నిరాకరిస్తున్నారు. తమ జాతీయ మహాకవిగా పాకిస్థాన్ ప్రజలు గౌరవించే అల్లామ ఇక్బాల్ రామాయణ మహానాయకుడిని 'ఇమామ్ –ఎ– హింద్' (భారతదేశ ఆధ్యాత్మిక నాయకుడు) అని ప్రస్తుతించాడు. మరి కాంగ్రెస్ వాదులు, కమ్యూనిస్టులు అంబేద్కర్ వాదులు మొదలైన వారు ప్రధాని ఈ నెల 22న అయోధ్యలో రాముడికి చేయనున్న 'ప్రాణ ప్రతిష్ఠ'ను ఎందుకు వ్యతిరేకిస్తున్నారు? విధిగా వికసించే చరిత్రకు వారి వైఖరి సమ్మతమేనా? ఆధునిక భారతదేశ సమైక్యత బ్రిటిష్ వలసపాలనా దక్షత నిర్మించింది కాదు. 1950లో అమలులోకి వచ్చిన భారత రాజ్యాంగం మాత్రమే వాటికి భరోసా. ఆ సమైక్యత మౌలికంగా సాంస్కృతిక, నాగరికతా విధాయకమైనది. భారత్ భావన లేదా భారత జాతీయ అస్తిత్వ నిర్మాణంలో రాముడు ఒక ప్రధాన వ్యక్తి. స్వాతంత్ర్య లబ్ధి వెన్వెంటనే అయోధ్యలోని బాబ్రీ మసీద్ స్థానంలో రామాలయాన్ని పునర్నిర్మించాలని హిందువులు చేసిన డిమాండ్ పూర్తిగా న్యాయసమ్మతమైనది. దేశ విభజన కల్లోల పరిస్థితుల కారణంగా నాడు ఆ డిమాండ్‌పై ప్రజలు శ్రద్ధ చూపలేదు. వామపక్షవాదులు, లౌకికవాదులు విశ్వసి?స్తున్నట్టుగా ఆ డిమాండ్ సంఘ్ పరివార్ కృత్రిమంగా సృష్టించింది కాదు. 1980 దశకంలో ఆ డిమాండ్ మళ్లీ ఊపిరిపోసుకున్నప్పుడు ఉత్తరాది రాష్ట్రాలలో భారతీయ జనతా పార్టీ నాయకుల కంటే కాంగ్రెస్ పార్టీ నాయకులే ముందుగా దానికి మద్దతు నిచ్చారు! జూన్, 1989లో పాలంపూర్ (హిమాచల్‌ప్రదేశ్)లో జరిగిన పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశంలో మాత్రమే అయోధ్యలో రామాలయాన్ని నిర్మించాలన్న తీర్మానాన్ని బీజేపీ ఆమోదించింది. బాబ్రీ మసీద్ తాళాలు తెరిచింది ఎప్పుడు? 1986లో. అప్పుడు ప్రధానమంత్రిగా ఉన్నది ఎవరు? రాజీవ్ గాంధీ. ఈ వాస్తవాన్ని నేటి కాంగ్రెస్ నాయకులు ఎలా మరచిపోయారు? 1989 నవంబర్‌లో అయోధ్యలో జరగనున్న శిలాన్యాస్ (శంకుస్థాపన) కార్యక్రమంలో పాల్గొనేందుకు నాటి కేంద్ర హోంమంత్రి బూటాసింగ్‌ను రాజీవ్ గాంధీయే పంపించారు. అంతేనా? 1989 పార్లమెంటరీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని రాజీవ్ గాంధీ –ఫైజాబాద్‌లో ఒక ర్యాలీలో ప్రారంభించారు. ఆ బహిరంగసభలోనే ఆయన 'రామరాజ్యం' స్థాపిస్తానని హామీ ఇచ్చారు. ఈ నెల 22న అయోధ్యలో రామాలయ ప్రారంభోత్సవంలో పాల్గొనవలసిందిగా తమకు అందిన ఆహ్వానాలను కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, సోనియా, లోక్‌సభలో ప్రతిపక్ష నేత అధీర్ రంజన్ చౌధరి తిరస్కరించారు. 'అయోధ్యలో ఆలయ అంశాన్ని సంఘ్ పరివార్ / బీజేపీలు తమ రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకుంటున్నాయని వారు విమర్శించారు. అదే ప్రకటనలో వారొక వ్యాఖ్య కూడ చేశారు: 'మతం అనేది ఒక వ్యక్తిగత వ్యవహారం'. అవునా? మతం వ్యక్తిగత వ్యవహారమే అయితే అయోధ్యలో రాజీవ్ చేపట్టిన చర్యలను ఎలా అర్థం చేసుకోవాలి? జనవరి 15న తాము అయోధ్యను సందర్శించి సరయు నదిలో స్నానం చేసి రామ్ లల్లాకు పూజలు నిర్వహిస్తామని యూపీలో పలువురు కాంగ్రెస్ నాయకులు ఎందుకు ప్రకటించారు? సోనియా, రాహుల్, ప్రియాంకలు సైతం సమీప భవిష్యత్తులోనే అయోధ్యలోని రామాలయాన్ని సందర్శిస్తే మనం ఆశ్చర్యపోనవసరం లేదు. అసలు రామాలయం విషయమై కాంగ్రెస్ పార్టీ ఇంతగా ఎందుకు ఊగిసలాట ధోరణిలో వ్యవహరిస్తోంది? హిందువుల మనోభావాలను ఎందుకు ఉపేక్షించింది? తొలుత రామజన్మభూమి ఉద్యమాన్ని వ్యతిరేకించి, ఆ తరువాత ఆ ఉద్యమం పూర్తిగా బీజేపీ గుత్తాధిపత్యంలోకి పోయేందుకు ఎందుకు అనుమతించింది? హిందువుల న్యాయసమ్మతమైన ఆకాంక్షలను గౌరవించి, అంగీకరించాలని ముస్లింలకు ఎందుకు నచ్చచెప్పలేదు? సరే, ముస్లిం సమాజ మత, సామాజిక, రాజకీయ నాయకులు రామాలయంపై ఎందుకు అంతగా పట్టు విడుపులు లేని ధోరణి ప్రదర్శిస్తున్నారు? తొలుత వారు, అయోధ్యలో రామజన్మభూమిగా హిందువులు విశ్వసించే ప్రదేశంలోని రామాలయాన్ని కూల్చివేసి బాబ్రీమసీద్‌ను నిర్మించారనే వాదనను వామపక్షాలవారితో పాటు తిరస్కరించారు. అసలు ఆ స్థలం రామజన్మభూమి అవునా కాదా అనేది మత విశ్వాసానికి సంబంధించిన విషయం. అయితే ఆ ప్రదేశంలోని ఒక పురాతన ఆలయాన్ని కూల్చి మసీదును కట్టారనడం కొట్టివేయలేని వాస్తవం. బాబ్రీ మసీద్‌ను కాపాడడమనేది భారత్ లోని ముస్లింలకు ఒక జీవన్మరణ సమస?్యగా పరిగణించడం ముస్లిం సమాజ పెద్దలు చేసిన తప్పు. భారత్‌లో లౌకికవాదాన్ని కాపాడేందుకు బాబ్రీ మసీద్‌ను సంరక్షించడం తప్పనిసరి అని కాంగ్రెస్, వామపక్షాలు, ముస్లిం నాయకులు ముక్తకంఠంతో వాదించడం మరో తప్పు. దీనివల్ల, ఆచరణలో లౌకికవాదం ముస్లింలకు సానుకూలంగాను, తమకు వ్యతిరేకంగాను ఉంటుందని హిందువులు భావించేందుకు ఆస్కారమేర్పడింది. ఇంతకూ ముస్లిం నాయకులు తమ మొండి వైఖరితో ఏమి సాధించినట్టు? ఆత్మ పరిశీలన చేసుకుంటారా? కాలమే చెప్పాలి.

సామాజిక దృక్పథంతో మీరు రాసే రచనలు
editor. prajapalana@gmail.com
మెయిల్ కు పంపించినచో ప్రజా పాలన
దినపత్రికలో ప్రచురించబడును

# కరుణ కుమార కథల్లో నిశితమైన దళిత స్పృహ



వందల సంవత్సరాల కుల చరిత్ర బ్రిటిష్ వలస పాలనలో ఆధునికమవుతున్న భారత దేశంలో మొదటిసారిగా ప్రశ్నింపబడింది. ఇంగ్లీషు విద్యా ఉద్యోగాల వల్ల, ఆధునిక ప్రాపంచిక విజ్ఞాన శాఖల పరిచయం వల్ల పెరిగిన హేతుబద్ధ మానవీయ దృష్టి ఇందుకు దోహదపడింది. ఈ నేపథ్యంలో జ్యోతిబా ఫూలే 1873–74లలో సత్యశోధక సమాజాన్ని స్థాపించి కుల వ్యవస్థ మూలాలకు, ఉనికికి సంబంధించిన చర్చ ప్రారంభించాడు. 1910 నాటికి శివరామ్ కాంబ్లే నిమ్న జాతుల వారి మహాసభను ఏర్పాటు చేశాడు. కర్మ వీర్ షిండే- నారాయణ్ గణేష్ చందావర్కర్ సహకారంతో దళిత జాతుల సేవా సంఘం స్థాపించాడు. ఆ సమయంలోనే హిందూ మత సంస్కరణ కొరకు బ్రహ్మ సమాజం, ఆర్య సమాజం ఏర్పడి దళితుల ఆత్మగౌరవ చైతన్యానికి అభివృద్ధికి కారణమయినాయి. 1917లో కలకత్తా కాంగ్రెస్ సమావేశం దళితుల అభివృద్ధిని కోరుతూ అస్పృశ్యతను నిరసిస్తూ తీర్మానాలు చేసింది. 1920 నుండి జాతీయోద్యమ రాజకీయా లలో అస్పృశ్యతా నివారణ ప్రధాన అంశమయింది. 1923 తరువాత హరిజనోద్యమ నిర్మాణం ప్రముఖంగా ముందుకు వచ్చింది. 1924లో డా. బి.ఆర్ అంబేద్కర్ అస్పృశ్యతా నివారణోద్యమాన్ని ప్రారంభించాడు. ఈ తరుణంలో భిన్న కులాల సమూహాల అనుభవాల వ్యక్తీకరణకు వాతావరణం సిద్ధమై తెలుగు సాహిత్యం దళిత చైతన్యాన్ని ప్రతిఫలింప చేయడం అత్యంత సహజంగా ప్రారంభమైంది. అగ్రకులాల ఆధిపత్యాన్ని ప్రశ్నిస్తూ, తిరస్కరిస్తూ స్వీయ జీవితానుభవాలతో తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేస్తున్న వాళ్లు దళిత బహుజనులే కాక ఇతర వర్గాల నుండి అనేకమంది ఉన్నారు. 1934 నుంచి 1968 వరకు గల కాలాన్ని దళిత కథల ప్రాథమిక దశగా విమర్శకులు గుర్తించారు. శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రిని ఈ విభాగంలో మొదటి కథకుడిగా భావిస్తున్నాం. ఈ దశలోనే అభ్యుదయ దృక్పథంతో దళితుల పక్షం వహించి కథలను రచించిన వారు కరుణకుమార. వీరి అసలు పేరు కందుకూరి అనంతం. అరసం గుంటూరు శాఖ ఈమధ్య కథా స్రవంతి పేరుతో పదిమంది ప్రసిద్ధ రచయితల కథా సంపుటాలను విడుదల చేసింది. అందులో ఒకటైన 'కరుణకుమార కథలు' సంపుటి దళిత బహుజన వాదాన్ని బలంగా వినిపించి ప్రత్యేకతను సంతరించుకుంది. ఈ కథలు 1934–1956 మధ్యకాలంలో రచింపబడినాయి. 'పోలయ్య' కథ అస్పృశ్యతకు సంబంధించినది. రాత్రిపూట రైలు దిగిన బ్రాహ్మణుడు పోలయ్య బండి తీయడానికి సుముఖంగా లేకపోయి నప్పటికీ ఎక్కువ డబ్బును ఇస్తానని నానారకాలుగా ఒప్పించి ఊర్లోకి వెళ్లడానికి బండి ఎక్కుతాడు. దారి మధ్యలో జరిగిన సంభాషణలో పోలయ్య దళితుడని తెలుసుకొని గ్రామానికి చేరిన తరువాత గ్రామ పెద్దలతో కలిసి అతన్ని హింసిస్తాడు. కానీ పోలయ్య ప్రాణాపాయ పరిస్థితులలో తన పేరు పౌలయ్య అని తాను క్రైస్తవుడనని చెప్పి ప్రమాదం నుండి తప్పించుకుంటాడు. అది బ్రిటిష్ పాలనా కాలం గనుక ఫాదర్‌లకి సర్కారు వారికి చాలా స్నేహం ఉంటుందని గ్రామ పెద్ద నాయుడు శిక్షించడానికి వెనుకంజ వేస్తాడు. ప్రభువుల మతం క్రైస్తవం కనుక ఆ మతాన్ని నిందిస్తే ప్రభువును నిందించినట్లేనని బ్రాహ్మణుడు తప్పుకుంటాడు. దళిత స్త్రీ శ్రమను ఆమె కుటుంబపోషణ బాధ్యతను ఎలా తీసుకుంటుందో యంత్రాలు మనుషుల ఉపాధిని ఎలా పోగొడతాయో పోల య్య పాత్ర సంభాషణ ద్వారా రచయిత తెలియజేస్తాడు. రాజ్యాధికారం ప్రభావం ఎలా ఉంటుందో సంప్రదాయాలు కట్టుబాట్లు ఎలా విడిపోతాయో విశదపరుస్తుంది కథ. కుల వ్యవస్థ చేత తిరస్కరించబడి బహిష్కరించబడిన దళితులకు క్రైస్తవ మిషనరీలు మతమార్పిడి ద్వారా సామాజిక గౌరవాన్ని కల్పించడాన్ని ఈ కథ స్పష్టపరుస్తుంది. దళిత స్త్రీల దుస్థితిని చిత్రించిన కథ 'పశువుల కొఠం'. అంటరాని వాళ్ళుగా పరిగణిస్తూనే హీనంగా చూస్తూనే దళిత మహిళలని చెరపట్టే అగ్రకుల ఆధిపత్య పురుషాహంకారాన్ని, అందుకు వారి ప్రయత్నాలను వన్నే కుట్రలను కళ్ళముందు ఉంచుతుంది కథ. పెంచలి, రొబ్బడు ఒకరినొకరు ప్రేమించుకుంటారు. పెళ్లి చేసుకోవాలనుకుంటారు. రాయుడు పెంచలిని లొంగదీసుకోవాలని ప్రయత్నిస్తాడు. ఆమె తిరస్కరిస్తుంది. రొబ్బడు పోలీసు సూపరిండెంట్ వద్ద గుర్రాన్ని చూసుకుంటూ ఉంటాడు. సూపరిండెంట్ అనుమతితో తన పెళ్లిలో ఆ గుర్రం మీద ఊరేగాలనుకుంటాడు. దీనిని అడ్డుకోవడం కోసం రాయుడు బహుజనుల ఐక్యతను దెబ్బతీసేలా రెచ్చగొట్టి ప్రేరేపిస్తాడు. పెంచలి రొబ్బడుల పెళ్లి విషయం తెలుసుకున్న రాయుడు పన్నిన కుట్రతో రొబ్బడి చేతిలోనే పెంచలి ప్రాణాలు పోయేంతగా దెబ్బలు తిని మతిభ్రమణకు చేరువై పడిపోతుంది. 'కయ్య – కాలువ' ఒక దళిత రైతు కథ. వంద ఎకరాల భూమికి యజమానురాలైన లక్ష్మమ్మ ఆమె పొలం పక్కన కొండడు అనే దళితునికి అర్ధ ఎకరం పొలం ఉండడాన్ని భరించలేక దాన్ని తన పొలంలో కలిపేసుకోవడానికి కొండడిని అనేక విధాల పీడిస్తుంది. ఆ పొలాన్ని కాపాడుకోవాలని పట్టుదలతో మంచి పంట పండిస్తాడు. లక్ష్మమ్మ బంధువులతో కలిసి కుట్ర చేసి దొంగతనం నింద మోపి కేసు పెట్టి అపరాధం వేయిస్తుంది. చివరకు పంటకు అగ్గి పెట్టిస్తుంది. కాలిపోతున్న పంటను చూసి కుప్పకూలిపోతాడు కొండడు. ఆధిపత్య కుల పీడన మీద దళితుల తిరుగుబాటు కథ 'కొత్త చెప్పులు'. కొత్త చెప్పులు కుట్టి తీసుకురావడంలో ఒకరోజు ఆలస్యమైందని నరిసి అనే దళిత మహిళను చిన్నపరెడ్డి కొడతాడు. ఆమె చనిపోవడంతో బావిలో పడవేయిస్తాడు. విషయం తెలుసుకున్న దళితులు అతని ఎద్దు చనిపోతే తీసుకుపోవడానికి రారు. చివరికి అగ్రకులాల వారు గ్రామంలోని వారు కలిసి ఎద్దును పూడ్చవలసి వస్తుంది. నరసి కుట్టించిన కొత్త చెప్పుల వల్ల కాళు పుండుపడి ఆసుపత్రిపాలై చిన్నపరెడ్డి ప్రాణం వదులుతాడు. విద్యావంతులైన దళితులు కూడా కులవివక్షతను వర్గ వైరుధ్యాలను ఎదుర్కొనక తప్పలేదని తెలిపే కథ 'టార్చిలైట్'. జకరయ్య అనే దళిత ఉపాధ్యాయుడు ఉత్తర్వులను అనుసరించి తప్పని స్థితిలో సంపన్నుల దగ్గర విరాళాలు సేకరించి ఆటల పోటీలు నిర్వహిస్తాడు. బహుజనుల పిల్లలే బహుమతులన్నీ గెలుచుకుంటారు. అగ్రకులాల వారి ఒత్తిడితో పిల్లల బహుమానాలను తిరిగి తీసుకుంటాడు. వాటిని గ్రామపెద్ద పెద్దిరెడ్డి స్వాధీనంలో పెట్టుకుంటాడు. కానీ టార్చిలైట్‌ను బహుమతిగా పొందిన విద్యార్థి తిరిగి ఇవ్వడు. కథ మలుపులు తిరిగి చివరికి జకరయ్య విధులకు అనర్హుడిగా తీర్మానించబడి ఉద్యోగం నుండి తొలగించబడతాడు. దళిత కథల్లో తొలి తరానికి సంబంధించినవి కాబట్టి చాలా కథల్లో ధిక్కారం లేకపోవడం, కేవలం కారుణ్యం మాత్రమే చిత్రించగలిగిన పరిస్థితి ఈ కాలపు పాఠకులను కలచి వేస్తుంది. కుల వివక్షతలు, వర్గ వైరుధ్యాలు, అధికార ఆర్థిక ఆధిపత్యాలు పోయి సాంఘిక సమానతా సంస్కృతి పరిపూర్ణంగా వికసించాలని దళిత సాహిత్యపు తొలినాళ్లలోనే మనసులని కదిలించేలా చిత్రించినవి కరుణ కుమార కథలు.

# "దళిత కవిత్వం అంటేనే ప్రశ్నించడం."



లోక్ నాయక్ ఫౌండేషన్ జీవన సాఫల్య పురస్కారాన్ని అందుకున్న సందర్భంగా కవి, అంతర్జాతీయ పర్యటన శాఖా నిపుణులు తుల్లిమల్లి విల్సన్ సుధాకర్‌తో ఇంటర్వ్యూ. సుధాకర్ గారూ, పాతికేళ్ల కిందటి కవిత్వారంభ యవ్వనం, ఇప్పుడు సాఫల్య దశకు చేరిందని అనుకుంటున్నారా? నా కవిత్వం సాఫల్య దశకు చేరిందో లేదో పాఠకులే చెప్పాలి. నేను చెప్పడం సాహసమే అవుతుంది. రాయాల్సింది చానా ఉంది. కాకపోతే గత పాతికేళ్లుగా నేను నిరంతర సమస్యల అధ్యయనంతో కవిత్వం రాస్తున్నందున, ఎప్పటికప్పుడు నవీకరించబడే వ్యక్తీకరణ ప్రక్రియలో వ్రాయడం, నాకంటూ ఒక వ్యక్తీకరణను సృష్టించుకోడం వల్ల నా కవిత్వం ఎప్పుడూ కొత్తదనాన్ని వెతుకుతున్నట్లు అనిపిస్తుంది. సొంత అభివ్యక్తిని సాధించడంలో విజయం సాధించానేమో అని అప్పుడప్పుడూ అనిపిస్తుంది. ఆశ్చర్యకరమై పోలికలు, సంక్లిష్టంగా అనిపించే అల్లికలు, పదునైన ఆగ్రహం, ప్రత్యేకమైన డిక్షన్... వీటిని మీ కవిత్వంలో ప్రధాన పనిముట్లు అనుకోవచ్చా? ప్రపంచవ్యాప్తంగా ఉన్న సమస్యల గురించి నేను రాస్తున్నాను. నేను విశ్వవ్యాప్త ప్రేమ, బాధ, కోపం, పోరాటాలను కవిత్వంలో వ్యక్తీకరిస్తున్నాను. వీటిని కవిత్వంలో వ్యక్తీకరించే సాధనాలు నాకు ఎన్నో దొరికాయి. కవిత్వంలోనే ప్రశ్నించడం ఒకటి. దళిత కవిత్వం అంటేనే ప్రశ్నించడం. అదే పనిముట్లతో గిరిజనులు, మైనార్టీల సమస్యల గురించి రాయగలిగాను. సమకాలీన ప్రపంచంలోని ప్రధాన స్రవంతిలో ఉన్న సమస్యలపై అవగాహన పెంచుకుని, కవిత్వపాదాల్లో నిరసన, ప్రతిఘటన తెలియజేశాను. వ్యవస్థలో మార్పు కోరుకున్నాను. ఆంధ్రాలో దళితుల ఊచకోత, మణిపూర్‌లో క్రైస్తవులపై జరుగుతున్న హింస, హిజాబ్, పాలస్తీనా ప్రజలపై జరుగుతున్న మారణకాండ, వీటన్నింటి మీద కవిత్వం రాసాను. రాయడానికి ప్రపంచ సమస్యలే నాకు పెద్ద కాన్వాసు. వీటినుండి స్ఫూర్తి పొందుతున్నాను. ఇంకా రాయాల్సింది ఎంతో ఉంది. కవిగానే కాదు, పర్యాటక రంగ నిపుణునిగా కూడా మీకు జీవనసాఫల్య పురస్కారం ఇస్తున్నారు. ప్రపంచ పర్యటన మీ కవిత్వానికి ఎంతవరకు ఉపయోగపడింది? చాలా మంది ఫీల్డులో ఎలాటి పాత్ర లేకుండానే పాల్గొనకుండానే ఉద్యమంలోకి వస్తుంటారు. కొంతమంది జర్నలిజం వార్తల ఆధారంగా కవిత్వం రాస్తారు, వివిధ సమస్యలపై అభిప్రాయాలు వ్యక్తం చేస్తుంటారు. ఈ గందరగోళంలో వాస్తవాలు మరుగుపడుతుంటాయి. నిజానిజాలు కనిపెట్టడానికి ఎంతమందికి మూడో నేత్రం ఉంది? వివిధ దేశాలను సందర్శించే అవకాశం ఉండడం వల్ల కొన్ని కదలికలను, ఉద్యమాలను దగ్గరగా చూడగలిగాను. దక్షిణాఫ్రికాలో నల్లవారి బాధలే కాదు, తెల్లవారి కష్టాలు, భారతీయుల కష్టాలు, నల్లజాతీయుల ఆధిపత్యం కూడా చూడగలిగాను. మొరాకో వెళ్లినప్పుడు కాసాబ్లాంకా మురికివాడల్లో ప్రజల ఆత్మగౌరవ పోరాటాలు చూశాను. అభివృద్ధి చెందిన జపాన్‌లో కూడా అనేక రెస్టారెంట్‌లలో స్థానిక ప్రజలు, మైనారిటీలకు వ్యతిరేకంగా అనేక సైన్ బోర్డులు చూసాను. వివక్షాపూరిత చట్టాలు, జాత్యహంకార ప్రజలు కనబడతాయి. ఇవన్నీ దగ్గరగా చూడగలిగాను. దుబాయ్‌లో ఉన్నప్పుడు వలస కార్మికుల అవస్థలు కనబడుతుండేవి. ఇవన్నీ నాకవిత్వంలో రాసాను. మార్క్సిస్టులు క్షేత్రస్థాయిలో ఉండి ప్రజల సమస్యలు తెలుసుకుంటున్నారు. దళితోద్యమకార్యకర్తలు కూడా దళితుల సమస్యలను పూర్తిగా తెలుసుకుని రాస్తుంటారు. అలాంటి ప్రపంచానుభవం నాది. వివిధ ప్రదేశాల్లోని సమస్యలను చూసే అవకాశం లభించింది. అవన్నీ నా కవిత్వంలో నిలిచిపోతాయి. పేరు చూడకుండానే కవిత్వ కర్తను గుర్తుపట్టగలిగే అతి కొద్ది మంది కవుల్లో మీరు చేరారు, మీ వ్యక్తీకరణలోనే కాక, మీరు ఎంచుకునే వస్తువుల్లో కూడా మీ ముద్ర కనిపిస్తుంది. వాట్ నెక్స్ట్? కాన్సెప్ట్ వినే ఉంటారు. సాహిత్య సిద్ధాంతంలో, కవి కవిత్వం మీద ఎప్పటికీ ఆధిపత్యం వహించడు. కవి మరణిస్తాడు. కవిత్వం మాత్రమే మిగిలి ఉంటుంది. కవిత్వం రాసాక కవి మరణిస్తాడు. మరణం తరువాత, పాఠకులు మరిన్ని కళాకృతుల కోసం తహతహ లాడుతుంటారు. అలాంటి వాతావరణంలో పేర్లు చదవకుండా కేవలం కవిత్వం చదివి, కవి ఎవరో చెప్పగలిగిన బృందంలో నేనున్నందుకు సంతోషిస్తున్నాను. ఒక వ్యక్తి ఆరాధన కంటే వస్తువు మీద కవిత్వం రాసినప్పుడు ఇది జరుగుతుంది. ఈ లక్షణం కొనసాగుతుంది. అయితే వైయక్తిక అనుభూతులతో భావాలతో భావ కవిత్వం కూడా రాశాను.

కానీ నిరసన కవిత్వంలోనే వ్యక్తిగత అనుభూతులతో రాసినవి ఎన్నో ఉన్నాయి. కవిత్వంలో విశాల దృక్పథంతో రకరకాల అంశాలతో కవిత్వం రాస్తూ వచ్చాను.

# విశాఖలో జివిఎల్ 'సంక్రాంతి' దందా!

- ప్రభుత్వ రంగ సంస్థలపై 'చందాల' భారం
- ఎస్‌బిఐ లక్షలాది రూపాయలు స్పాన్సర్ షిప్?
- కేంద్రం అండ చూసేనా?



జివిఎల్ మహా సంక్రాంతి సంబరాల్లో ఎస్‌బిఐ ఏర్పాటు చేసిన స్టాల్ (ఇన్‌సెట్‌లో) జివిఎల్ మహాసంక్రాంతి సంబరాలు అంటూ ఏర్పాటు చేసిన బ్యానర్లు

విశాఖపట్నం, ప్రజాపాలన ప్రతినిధి:

ఆయన ఇక్కడ నుంచి ఏ ఎన్నికల్లోనూ పోటీ చేయలేదు. కేంద్ర, రాష్ట్రాల్లో ఏ సభకూ విశాఖ నుంచి గెలవలేదు. కనీసం నామినేట్ చేయబడలేదు. బిజెపి నాయకునిగా విశాఖ కేంద్రంగా గడిచిన రెండేళ్ల నుంచీ హడావుడి చేస్తూ సొంతంగా కార్యక్రమాలు చేపడుతూ వస్తున్నారు. ఉత్తరప్రదేశ్ నుంచి రాజ్యసభకు నామినేట్ అయ్యారు. ఆయనే జివిఎల్ నరసింహారావు. విశాఖపట్నంపై దృష్టి సారించి రాజకీయ కార్యకలాపాలు నిర్వహిస్తూ విశాఖ పార్లమెంట్ పరిధిలో పర్యటనలు చేస్తున్నారు. సంక్రాంతి మహా సంబరాల పేరుతో విశాఖలోని ప్రభుత్వ రంగ సంస్థల నుంచి రూ.కోట్లు వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లక్షలాది రూపాయలు ఇచ్చినట్లు సమాచారం.

ప్రభుత్వ రంగ సంస్థల అధిపతులతో భేటీ ఇందుకేనా?

కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలకు నిలయమైన విశాఖలో పరిశ్రమల అధిపతులతో నిత్యం సమావేశాలు, భేటీలు నిర్వహిస్తూ 'కేంద్రం తనను ఏపికి దూతగా పంపింది' అంటూ జివిఎల్ ప్రచారం చేసుకుంటున్నారు. ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా వైజాగ్ స్టీల్‌ప్లాంట్ కార్మికులు సుమారు రెండేళ్లుగా కేంద్రంపై పోరాడుతుంటే ఆ ఉద్యమంపై నీరుజల్లేందుకు ఆయన తప్పుడు ప్రకటనలకు పాల్పడుతున్నారు. 'ప్రయివేటీకరణ ఆగిపోయిందని ఒకసారి, కేంద్ర స్టీల్ మంత్రితో చర్చించానని, అమిత్ షా హామీ ఇచ్చారని మరోసారి ప్రకటనలు ఇస్తూ, తప్పుదారి పట్టించే యత్నం చేశారు. చైతన్యవంతమైన స్టీల్ కార్మికవర్గం జివిఎల్ ఎత్తులను ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ వాస్తవాలను ప్రజలు, కార్మికుల ముందు ఉంచుతోంది. కేంద్రంలోని బిజెపి, హోంమంత్రి అమిత్ షా పేరు చెప్పుకుంటూ జివిఎల్ పబ్బం గడుపుకుంటున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా ఆయన 'సంక్రాంతి' సంబరాలు నిర్వహించడం పెద్ద చర్చనీయాంశమైంది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) ద్వారా లక్షలాది రూపాయలు స్పాన్సర్ షిప్ చేయించుకున్నట్లు సమాచారం. ఎస్‌బిఐపైనే కాకుండా మరికొన్ని ప్రభుత్వ రంగ సంస్థలపైనా ఒత్తిడి తెచ్చి లక్షలాది రూపాయలు చందాల రూపంలో వసూలు చేస్తూ రూ.కోట్లు దండుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ కాలంలో హెచ్‌పిసిఎల్, హిందుస్థాన్ షిప్‌యార్డు, నేవల్ కమాండ్, స్టీల్‌ప్లాంట్, ఎన్‌టిపిసి సిఎమ్‌డిలు, ఎమ్‌డిలతో జివిఎల్ పలు దఫాలు చర్చలు జరపడంపైనా విమర్శలు వస్తున్నాయి.

### 12 నుంచి 15 వరకూ మహా సంక్రాంతి సంబరాలు

విశాఖలోని ఆంధ్రా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో మహా సంక్రాంతి సంబరాల పేరుతో ప్రభుత్వ రంగ సంస్థలపై ఆర్థిక భారాన్ని రుద్దినట్లు ఆ పార్టీలో గుసగుసలు వినిపిస్తున్నాయి. బీచ్ రోడ్డులో ఒక ఇంట్లో జివిఎల్ ఉంటూ పిఆర్‌ఒల వ్యవస్థ ద్వారా పలు కార్యకలాపాలు చేపడుతున్నారు. 2024 ఎన్నికల్లో విశాఖపట్నం పార్లమెంట్ స్థానానికి బిజెపి తరపున బరిలో దిగుతున్నట్లు ఇప్పటికే తనకు తానే ప్రకటించుకున్నారు. అయితే, పలువురు బిజెపి సీనియర్ నాయకులు జివిఎల్ కార్యకలాపాలకు దూరంగా ఉంటున్నారు.

### సెట్టింగులకు రూ.60 లక్షలు పైనే...

సంక్రాంతి సంబరాలకు అయ్యే సెట్టింగుల ఖర్చే రూ.60 లక్షల మేరకు ఉంటుందని తెలుస్తోంది. రోజూ కల్చరల్ కార్యక్రమాల పేర జబర్దస్త్ టీముల సందడి, పల్సర్ బైక్ ఝాన్సీ ఆటలు, సినీ తారలను 14న తీసుకొచ్చి ఆటా పాట ఏర్పాటు చేశారు. వీటి ఖర్చంతా ఎస్‌బిఐపై రుద్దినట్లు సమాచారం.

### జివిఎల్ అక్రమ చర్యలకు సిపిఎం ఖండన

ఎస్‌బిఐ సొమ్ముతో బిజెపి ఎంపి జివిఎల్ నరసింహారావు సంక్రాంతి సంబరాలు నిర్వహించడాన్ని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు తీవ్రంగా ఖండించారు. దీనిపై ఎస్‌బిఐ అధికారులు తక్షణమే ప్రజలకు సమాధానం చెప్పాలని, కేంద్ర ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. తన రాజకీయ లబ్ధి కోసం ఎస్‌బిఐ సిఎస్‌ఆర్ నిధులను సంక్రాంతి సంబరాల పేరుతో జివిఎల్ దుర్వినియోగం చేశారని విమర్శించారు.

# ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు



వేటపాలెం, జనవరి 16, ప్రజాపాలన : వేటపాలెం మండలంలోని రామచంద్రాపురంలో, సంక్రాంతి పండుగ సందర్భంగా, ట్రీ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో, నిర్వహించిన ముగ్గుల పోటీల్లో, మహిళలు వేసిన రంగవల్లులు విశేషంగా ఆకట్టుకున్నాయి. ముగ్గుల పోటీలలో సముద్రపు తాబేళ్లు, ఇతర సముద్ర జీవుల సంరక్షణ, జీవ వైవిధ్యపరిరక్షణ, పర్యావరణ పరిరక్షణ తదితర అంశాలపై, వేసిన ముగ్గులతో పండుగ వాతావ రణం నెలకొంది. కార్యక్రమంలో అతిథులుగా, న్యాయ నిర్ణేతలుగా విశ్రాంత తహసీల్దార్ దోగుపర్తి సుబ్రహ్మ ణ్యం, సుజాత దంపతులు వ్యవ హరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ, చెట్ల ప్రాముఖ్యత, సముద్ర తాబేళ్ల సంరక్షణ, మడ అడవుల ప్రాధా న్యత, జీవవైవిధ్య సంరక్షణ తదితర అంశాలపై, ముగ్గుల పోటీల నిర్వహణ వినూత్నంగా, భావితరాలకు మార్గదర్శకంగా ఉందన్నారు. హిందూ సాంప్రదాయాలలో ముగ్గుల పోటీలకు అత్యంత ప్రాధాన్యత ఉందన్నారు. అనంతరం విశ్రాంత తహసీల్దార్ సుబ్రహ్మణ్యం, తన సతీమణి సుజా తతో కలిసి, విజేతలకు, పాల్గొన్న మహిళలకు బహుమతులు పంపిణీ చేశారు. పోటీలలో 19 మంది మహిళలు పాల్గొనగా, మొదటి, ద్వితీయ, తృతీయబహుమతులతో పాటు, పాల్గొన్న ప్రతి మహిళకు, వేటపాలెం విజయసాయి గాస్ ఏజెన్సీ ప్రతినిధి రామిశెట్టి మస్తాన్‌బాబు, దేవి ప్రియ టెక్స్ టైల్స్ ప్రతినిధి వోలేటి చంద్రశేఖర్ లు బహుమతులు అందచేశారు. ట్రీ ఫౌండేషన్ జిల్లా సమన్వయకర్త శవనం చంద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో, రామచంద్రాపురం గ్రామ కాపులు, పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు ఐటీసీ-ట్రీ ఫౌండేషన్ అకౌంటెంట్ ఈ.దేవశాంత కుమార్, సముద్ర తాబేళ్ళ సంరక్షకులు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి పోటీలలో సత్తా చాటిన చీరాల కుర్రోడు నోమెర్



చీరాల, జనవరి 16, ప్రజాపాలన : జాతీయస్థాయిలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన, ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ 2023-24 పోటీలలో, చీరాలకు చెందిన ప్రముఖ బ్యాడ్మింటన్ యువ క్రీడాకారుడు నోమెర్ విశేష ప్రతిభ కనబరిచి, చీరాల సత్తా చాటి చెప్పారు. ఈనెల 11వ తేదీ నుండి 15వ తేదీ వరకు, మధ్యప్రదేశ్ రాష్ట్రం, ఇండోర్‌లో జరిగిన ఆల్ ఇండియా యూనివర్సిటీ ఛాంపియన్షిప్ పోటీలలో, అమరావతి కె.ఎల్.యూనివర్సిటీ రెండవ స్థానం సాధించింది. అంతేకాకుండా గత నెల డిసెంబర్‌లో కె.ఎల్.యూ నివర్సిటీ సౌత్ జోన్ విజేతగా నిలిచి, జాతీయస్థాయిలో రెండవ స్థానం సాధించింది. ఈ పోటీలలో చీరాలకు చెందిన నోమేర్ కె.ఎల్.యూనివ ర్సిటీకి ప్రాతినిధ్యం వహించడం చీరాల ప్రాంత వాసులకే గర్వకారణం. జాతీయస్థాయిలో నోమెర్ రాణించటం పట్ల, చీరాల ప్రాంతవాసులు హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు చేసుకుంటున్నారు. నోమేర్, చీరాల మున్సిపల్ కో-ఆప్షన్ మెంబర్, ప్రముఖ క్రీడాకారుడు షేక్.హ్యూమయూ న్ కబీర్ కుమారుడు. ఆయా రంగాల ప్రముఖులు, నోమేర్‌తో పాటు, కబీర్‌కు కూడా, శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. భవిష్యత్తు లో నోమెర్ అంతర్జాతీయ స్థాయిలో రాణించి, చీరాల కీర్తి పతాకను ప్రపంచ వ్యాప్తంగా చాటాలని మనస్ఫూర్తిగా ఆశిద్దాం.

# ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు



జగ్గయ్యపేట జనవరి 16 ప్రజాపాలన ప్రతినిధి పట్ట ణంలోని పాతపేట గడ్డ వద్ద ఆర్యవైశ్య యువజన సం ఘం ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకలు అంగరంగ వై భవంగా జరిగాయి. ఈ వేడుకలలో ముఖ్య అతిథులు గా ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీ శ్రీరాం రా జగోపాల్ తాతయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు , మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల కుమార్ రాజా, షరాబు వర్తక సంఘం సెక్రటరీ కొంకి మళ్ళ మల్లు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తుమ్మే ప ల్లి నరేంద్ర, మార్కెట్ యార్డు చైర్మన్ మానేపల్లి బ్రహ్మం గారు, చౌడవరపు జగదీష్ పాల్గొన్నారు ఈ కార్యక్రమం లో ఆర్యవైశ్య నాయకులు, ప్రముఖులు, పెద్దలు, యు వజన సంఘం ప్రతినిధులు, మహిళలు, చిన్నారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# గుడివాడలో ఈనెల 18న చంద్రబాబు రా కదిలిరా బహిరంగ సభను విజయవంతం చేయాండి: టిడిపి రాష్ట్ర నేతలు





గుడివాడ : ఈ నెల 18వ తేదిన గుడివాడ నియోజవర్గంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు రా కదిలిరా సభను విజయవంతం చేయాలని మాజీ మంత్రులు దేవినేని ఉమామహేశ్వరరావు, పత్తిపాటి పుల్లరావు, మాజీ ఎం.పి మాంగటి బాబులు పిలుపు నిచ్చారు. మంగళవారం స్థానిక మల్లాయిపాలేం సమీపంలోని అలంకృత పంక్షన్ హాల్ సమీపంలో టిడిపి ఇనాచార్జి వెనిగండ్ల రాము అద్వర్యంలో ఈ నెల 18వ తేది ఏర్పాటు చేయునున్న టిడిపి అధినేత చంద్రబాబు పాల్గొనే రా కదిలిరా అనే బహిరంగ సభ ప్రాంగణాన్ని పిల్లి మాణిక్యాలరావు, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావులతో కలసి పత్తిపాటి పుల్లరావు, మాంగటి బాబు, దేవినేని ఉమాహేశ్వరరావులు పరిశీలించారు. అనతరం వారు మాట్లాడుతూ అన్నా ఎన్టీఆర్ వర్ధంతి రోజున లక్షలాది మందితో గుడివాడ సభను చరిత్ర సృష్టిస్తుందన్నారు. టిడిపి కైవసం చసుకునే మొదటి సీటు గుడివాడదేన్నారు. రాజకీయాలను అగౌరపరుస్తున్న గుట్కా నానిను, ప్రజలందరూ ఛీ కొడుతున్నారన్నారు. కొడాలి నాని లాంటి వ్యక్తి రాజకీయాల్లో అనర్హుడన్నారు. టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థి గుడివాడలో విజయం సాధిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, సర్పంచుల సంఘం నియోజకవర్గ అధ్యక్షులు కాకరాల సుభాస్‌చంద్రబోసు(సురేష్), తెలుగురైతు రాష్ట్ర కార్యదర్శి చల్లగుళ్ళ సుబ్రహ్మణేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి సాయన పుష్పవతి, నాయకులు గోర్జి సత్యనారాయణ, దానేటి సన్యాసిరావు. టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆదాయ పంపిణీలో అసమానతలు

- స్థిర ఆదాయం పొందే వారిలో కొంత మెరుగు
- దినసరి వేతనాలలో భారీ వ్యత్యాసం
- స్వయం ఉపాధిలోనూ అంతంతే

న్యూఢిల్లీ : దేశంలో మహిళా కార్మికుల కూర్పులో మార్పు చోటుచేసుకుంటోంది. వృద్ధులు, విద్యార్థులు తక్కువగా ఉన్న వారు పనులకు దూరమవుతుంటే యువతులు, విద్యావంతులు కార్మిక శక్తిలో భాగస్వాములవుతున్నారు. 1983లో దేశంలో సుమారు 33% మంది గ్రామీణ మహిళలు జీతాలు తీసుకుంటూ ఉపాధి పొందారు. అయితే 2017 నాటికి ఇది 20%కి పడిపోయింది. అప్పటి నుండి గ్రామీణ భారతంలో ఉపాధి రేటు పెరుగుతోంది. ఇక్కడ గమనించాల్సిన ముఖ్య విషయమేమంటే మహిళల్లో దినసరి వేతన కార్మికుల సంఖ్య తగ్గిపోతుంటే స్థిరమైన వేతనాలు పొందుతున్న వారి సంఖ్య పెరుగుతోంది. ఫలితంగా పురుషులు, మహిళల మధ్య ఆదాయ వ్యత్యాసం తగ్గుతోంది.

2021-22లో స్థిరమైన జీతాలు తీసుకుంటున్న పురుషుల సగటు నెలసరి ఆదాయం రూ.17,910 కాగా మహిళల ఆదాయం రూ.13,666. అదే రోజువారీ వేతనాలు పొందే వారిలో ఈ వ్యత్యాసం బాగా అధికంగా ఉంది. పురుషులు సంపాదించే దానిలో కేవలం 60% మాత్రమే మహిళలు పొందుతున్నారు. ఉదాహరణకు మహిళలు రోజుకు రూ.230 మాత్రమే సంపాదిస్తుంటే పురుషులు మాత్రం రూ.358 పొందుతున్నారు. దురదృష్టవశాత్తూ సంస్కరణల అనంతర కాలంలో స్వయం ఉపాధి పొందిన మహిళల వాటా స్థిరంగా ఉంది. అయితే ఇది కోవిడ్, ఆ తర్వాత కాలంలో కొంత పెరిగింది. ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే స్వయం ఉపాధి పొందుతున్న పురుషులు ఆర్జిస్తున్న మొత్తంలో కేవలం 40% మాత్రమే మహిళలు సంపాదించగలుగుతున్నారు. స్వయం ఉపాధి పొందుతున్న పురుషులు నెలకు సగటున 12,099 సంపాదిస్తుండగా మహిళలు మాత్రం కేవలం రూ.4,809 మాత్రమే ఆర్జిస్తున్నారు.

ఆదాయ పంపిణీలో ఈ అసమానతలకు కారణం ఏమిటి? స్వయం ఉపాధి పొందుతున్న వారు, స్థిరమైన జీతాలు పొందుతున్న వారు, రోజువారీ సంపాదనతో జీవిస్తున్న వారు...ఇలా ఈ మూడు తరగతులకు చెందిన పురుషులు, మహిళల ఆదాయాల మధ్య వ్యత్యాసాలు వేర్వేరుగా ఉంటున్నాయి. స్థిరమైన జీతాలు పొందుతున్న వారికి సంబంధించి పురుషులు సంపాదిస్తున్న దానిలో సగటున 90% వరకూ మహిళలు పొందుతున్నారు. అదే స్వయం ఉపాధి పొందుతున్న వారిలోనూ, రోజువారీ సంపాదన పొందే వారిలోనూ ఈ అంతరం అధికంగా ఉంటోంది. ఇక్కడ గమనించాల్సిన మరో విషయం ఏమిటంటే రెండవ, మూడవ త్రైమాసిక కాలాల్లో మాత్రం ఆదాయ అంతరాలు తగ్గుతున్నాయి. దీనికి రెండు కారణాలు ఉండవచ్చు. లేబర్ మార్కెట్‌లో లింగ వివక్ష తగ్గుతూ ఉండవచ్చు. యజమానులు పురుషులను, మహిళలను సమానంగానే చూస్తుంటారు. లేదా మహిళల పని స్వభావం మారుతూ ఉండవచ్చు. ఎందుకంటే విద్యావంతులు, వృత్తిపరమైన నైపుణ్యం ఉన్న వారు లేబర్ మార్కెట్‌లో ప్రవేశించారు. ఇతర రంగాలకు సంబంధించి వ్యవసాయంలో తక్కువ మంది, సేవల రంగంలో ఎక్కువ మంది మహిళలు పనిచేస్తున్నారు.

# సమస్యల సుడిగుండంలో సర్వేయర్లు

- ప్రమోషన్ ఛానెల్‌కు నోచుకోని వైనం
- స్పోర్ట్స్ కోటాలో ఎంపికైన వారికి ప్రాక్టికల్ ఎగ్జామ్స్ లేనట్లేనా..?



అమరావతి, ప్రజాపాలన ప్రతినిధి:

భూముల రీ సర్వేలో కీలకంగా వ్యవహరించే గ్రామ సర్వేయర్లు సర్వీస్ సమస్యల పరిష్కారానికి నోచుకోక కొట్టుమిట్టాడుతున్నారు. తమకు ఇప్పటి వరకు ప్రమోషన్ ఛానెల్ లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏపిపిఎస్‌సి నిర్వహించే డిపార్టుమెంట్ టెస్టులు విలేజ్ సర్వేయర్లకు గ్రేడ్-2 నుంచి గ్రేడ్-1కి వెళ్లే డిపార్టుమెంట్ టెస్టుకు సంబంధించి నోటిఫై ఏపిపిఎస్‌సి చేయడం లేదని, ఫలితంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు గ్రామ సర్వేయర్లు వాపోతున్నారు. గ్రేడ్-3 నుంచి గ్రేడ్-2కు రీ డిజిగ్నేషన్ చేసినంత మాత్రాన తమకు అదనంగా వచ్చే బెనిఫిట్స్ లేవని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రేడ్ ప్రమోట్ చేస్తే రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు అదనంగా కలవాల్సి ఉండగా, అందుకు భిన్నంగా ఎటువంటి ఆర్థిక బెనిఫిట్స్‌ను ప్రభుత్వం కల్పించకపోవడంపై గ్రామ సర్వేయర్ల సంఘం ఆందోళన వ్యక్తం చేస్తోంది. సీనియార్టీ లిస్టు విషయంలోనూ ప్రభుత్వం జాప్యం చేస్తోందని, నిత్యం తమతో కలిసి పనిచేసే విఆర్‌ఒలకు సంబంధించి లిస్టు తయారైందని పేర్కొంటున్నారు.

రెండో విడతలో స్పోర్ట్స్ కోటాలో విధుల్లో చేరిన వారు ప్రత్యేక కారణాల వల్ల డిపార్టుమెంట్ పరీక్షలు పాస్ కాలేదని, కొందరు మరలా పరీక్షలు రాసి పాసైనప్పటికీ ఇప్పటికీ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించకపోవడంతో వారంతా తక్కువ వేతనంతో పనిచేస్తున్నారు. ఎక్స్ సర్వీస్ కోటాలో విధుల్లో చేరిన వారికి ఎక్స్ సర్వీస్ బేసిక్ వర్తించేలా చూడాలని ఉన్నతాధికారులకు సర్వేయర్లు పలుమార్లు విజ్ఞప్తి చేసినా ఇప్పటికీ ఆ ఫైలుకు మోక్షం కలగలేదు. భూముల రీ సర్వే విషయంలో ఒక్కో గ్రామ సర్వేయర్‌కు ప్రత్యేకంగా ల్యాప్‌టాప్ కావాలని కోరుతున్నప్పటికీ ప్రభుత్వం నుంచి స్పందన రావడం లేదని, మండలానికి మూడు ల్యాప్‌టాప్‌లు ఇవ్వడంతో డేటా ఎంట్రీలో పొరపాట్లు దొర్లుతున్నాయని సర్వేయర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. క్యూబిఐఎస్, వెక్టరైజేషన్, డేటా ఎంట్రీ, విఎస్, విఆర్‌ఒ, ఎంఆర్‌ఒ లాగిన్స్, సబ్ డివిజన్ చేయడం వంటి పనులు ల్యాప్‌టాప్‌తోనే చేయాల్సి ఉంటుందని పేర్కొంటున్నారు. భూముల రీసర్వే విషయంలో ఏ సమస్య వచ్చినా తమపై నెట్టేస్తున్నారని, విఆర్‌ఒ నుంచి రెవెన్యూ అధికారుల వరకు జాయింట్ ఎల్‌పిఎమ్‌ల వరకు, సబ్ డివిజన్ విషయంలో తప్పులనూ తమపైకి నెట్టేయడం ఎంతవరకూ సబబు అని గ్రామ సర్వేయర్స్ యూనియన్ ప్రశ్నిస్తోంది.

# కొత్త పన్ను విధానంలో.. ప్రయోజనాల పెంపు

- ఇప్పటికీ పాత పన్ను విధానంపైనే టాక్స్ పేయర్ల ఆసక్తి
- బడ్జెట్ 2024పై ప్రజల్లో భారీ అంచనాలు

న్యూఢిల్లీ : కొత్త సంవత్సరంలో మొదటి నెల జనవరి కొద్ది రోజుల్లో ముగియనుంది. ఇక ఫిబ్రవరి 1న సాధారణ బడ్జెట్ ప్రారంభమవుతుంది. నెలరోజుల తర్వాత దేశంలో లోక్ సభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ బడ్జెట్ ప్రభుత్వానికి ఎంతో కీలకం కాబోతోంది. అందుకే బడ్జెట్‌పై ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ఎన్నికల బడ్జెట్ కావడంతో ప్రభుత్వం దీనిలో పలు ప్రయోజనాలను ప్రకటించవచ్చని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. బడ్జెట్‌కు ముందు ప్రతిసారీ పన్నుల విషయంలో ప్రజలకు అంచనాలు ఉంటాయి. ఈసారి కూడా అలాంటి అంచనాలే ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం కొత్త పన్ను విధానాన్ని ప్రాచుర్యంలోకి తీసుకురావాలని చూస్తోంది. కొత్త పన్ను విధానాన్ని ఎక్కువ మంది ప్రజలు ఎంచుకోవాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. అయితే ఇప్పటికీ పెద్ద సంఖ్యలో పన్ను చెల్లింపుదారులు పాత పన్ను విధానంలోనే కొనసాగుతున్నారు. పాత పన్ను విధానంలో లభించే అధిక పన్ను ప్రయోజనాలే ఇందుకు కారణం నిపుణులు చెబుతున్నారు. ఈ పరిస్థితిలో కొత్త పన్ను విధానంలో పన్ను ప్రయోజనాల పరిధిని పెంచే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది.

### పన్ను రాయితీలో మార్పు ఉండదు

ప్రభుత్వం ఆదాయం పన్ను విషయంలో ఒక విషయాన్ని స్పష్టంగా చెబుతోంది. నివేదిక ప్రకారం, ఈ బడ్జెట్‌లో కొత్త పన్ను విధానంలో పన్ను రాయితీలో పెరుగుదల ఉండదు. ఆర్థిక మంత్రిత్వ శాఖకు చెందిన సీనియర్ అధికారిని ఉటంకిస్తూ ఒక వార్తా సంస్థ ఈ విషయాన్ని చెప్పింది. కొత్త పన్ను విధానాన్ని ఎంచుకునే ఆదాయ పన్ను చెల్లింపుదారులకు రాబోయే బడ్జెట్‌లో ఆదాయపు పన్ను రాయితీ పరిధిని పెంచవచ్చని ప్రజలు ఊహించారు.




ప్రస్తుతం కొత్త పన్ను విధానంలో ఆదాయపు పన్ను రాయితీ పరిధి రూ.7 లక్షలు ఉంది. సంవత్సరానికి రూ.7.5 లక్షలకు పెంచాలని భావించారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గతేడాది బడ్జెట్(2023)లో ఈ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.7 లక్షలకు పెంచుతున్నట్లు ప్రకటించారు.

### ప్రయోజనాల జోడింపు

కొత్త పన్ను విధానంలో మొదట్లో పన్ను ప్రయోజనాలు చాలా తక్కువగా ఉన్నాయి. కానీ తర్వాత కొత్త పన్ను విధానంపై ఆసక్తి పెంచేందుకు అనేక పన్ను ప్రయోజనాలు జోడించారు. గత ఏడాది బడ్జెట్‌లో పన్ను రాయితీ పరిధిని పెంచడమే కాకుండా, ప్రాథమిక మినహాయింపు పరిమితిని రూ.2.5 లక్షల నుంచి రూ.3 లక్షలకు పెంచారు. కుటుంబ పింఛను కోసం రూ.15,000 తగ్గింపును కూడా ప్రభుత్వం ప్రారంభించింది. 2023 బడ్జెట్‌లో కొత్త పన్ను విధానంలో మొదటిసారిగా జీతం పొందిన వ్యక్తులు, పెన్షనర్లు, కుటుంబ పెన్షనర్లకు స్టాండర్డ్ డిడక్షన్ కోసం ఒక నిబంధన చేశారు.

### స్టాండర్డ్ డిడక్షన్ పెంచవచ్చు

జీతం పొందిన తరగతి, పెన్షనర్లు రూ. 40,000 వరకు స్టాండర్డ్ డిడక్షన్‌ను క్లెయిమ్ చేయవచ్చు. ఎలాంటి పత్రాలను సమర్పించాల్సిన అవసరం లేకుండా పన్ను మినహాయింపు పొందవచ్చు. కానీ 2019 లోక్‌సభ ఎన్నికలకు ముందు ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌లో మోడీ ప్రభుత్వం స్టాండర్డ్ డిడక్షన్ క్లెయిమ్ పరిమితిని రూ.40,000 నుంచి రూ.50,000కి పెంచింది. ఇప్పుడు ఎన్నికల ముందు ప్రవేశపెట్టనున్న మధ్యంతర బడ్జెట్‌లో మోడీ ప్రభుత్వం స్టాండర్డ్ డిడక్షన్ పరిమితిని మళ్లీ రూ.50,000 నుంచి రూ.75,000కి పెంచవచ్చు.

### 1న మధ్యంతర బడ్జెట్

2024 ఫిబ్రవరి 1న మధ్యంతర బడ్జెట్ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్నారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశపెడతారు. ఆర్థిక మంత్రి సీతారామన్ పార్లమెంట్‌లో బడ్జెట్ సందర్భంగా గత ఏడాది దేశం ఆర్థిక పరిస్థితి ఎలా ఉంది? రాబోయే ఆర్థిక సంవత్సరంలో ఎలాంటి కేటాయింపులు అవసరమో తెలియజేస్తారు. బడ్జెట్ సమర్పణకు ఒకరోజు ముందు అంటే జనవరి 31న దేశ ఆర్థిక సర్వేను సమర్పిస్తారు. ఆర్థిక మంత్రిత్వ శాఖకు అనుబంధంగా ఉన్న ముఖ్య ఆర్థిక సలహాదారు, వారి బృందం రూపొందించిన ఆర్థిక సర్వే జనవరి 31న వెలువడుతుంది. ఇది పార్లమెంటు బడ్జెట్ సమావేశాల సందర్భంగా జనవరి చివరి తేదీన పార్లమెంటు ముందుకు వస్తుంది.

# తాయిలాలు ఉంటాయా?

- ఫిబ్రవరి 1న నిర్మలమ్మ సమర్పించబోయే కేంద్ర బడ్జెట్‌పై పలు ఆశలు




న్యూఢిల్లీ : ఎన్నికల సంవత్సరంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సమర్పించబోయే బడ్జెట్ ఎలా ఉండబోతుందని అందరూ ఆసక్తికరంగా ఎదురు చూస్తున్నారు. ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ కేంద్ర బడ్జెట్‌ను సమర్పించడం వరుసగా ఇది ఆరో సంవత్సరం. అయితే మార్చి–ఏప్రిల్ నెలల్లో లోక్‌సభ ఎన్నికలు జరగనుండడంతో ఫిబ్రవరి 1న నిర్మలా సీతారామన్ సమర్పించబోయే బడ్జెట్ మధ్యంతర బడ్జెట్‌గానే ఉండనుంది. అంటే ఎన్నికలు ముగిసి కొత్త ప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్ సమర్పించే వరకు ప్రభుత్వ నిర్వహణ కోసం అవసరమయిన నిధులకు ఆమోదం పొందడానికి వీలుగా మధ్యంతర బడ్జెట్‌ను మాత్రమే సమర్పిస్తారు. ఈ బడ్జెట్‌లో కొత్తగా ఎలాంటి విధాన పథకాల ప్రకటనలూ ఉండవు. అంతేకాకుండా ఓటర్లను ప్రభావితం చేసే ఏ పెద్ద పథకాన్నీ చేర్చకూడదు. అయితే పన్నుల పెంపు, తగ్గింపు లాంటి అంశాలను మధ్యంతర బడ్జెట్‌లో ప్రకటించవచ్చు. ఈ నేపథ్యంలో ద్రవ్యోల్బణాన్ని అదుపులోనే ఉంచుతూ ప్రజల వినియోగాన్ని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊపునిచ్చేందుకు నిర్మలా సీతారామన్ ప్రయత్నించవచ్చని విశ్లేషకులు అంటున్నారు. వినియోగాన్ని పెంచాలంటే ఒక మార్గం ప్రజల చేతుల్లో ఎక్కువ సొమ్ము ఉండేలా చూడాలి. అలా చేయాలంటే పన్ను శ్లాబ్‌లను తగ్గించడం లేదాస్టాండర్డ్ డిడక్షన్‌ను పెంచడం ద్వారా ప్రజలపై పన్ను భారాన్ని తగ్గించాలి. మరో ప్రతిపాదన ఏమిటంటే గ్రామీణ ఉపాధి హామీ పథకం(నరేగా)కింద నిధులను పెంచడంతో పాటుగా రైతులకు ఇచ్చే ఆర్థిక సాయాన్ని పెంచడం. సార్వత్రిక ఎన్నికలకు ముందు వినియోగాన్ని పెంచడం కోసం నిర్మలా సీతారామన్ తన బడ్జెట్‌లో మహిళలు, అణగారిన వర్గాలకు అదనపు తాయిలాలను ప్రకటించే అవకాశం ఉందని ఆర్థిక విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అదే విధంగా వ్యవసాయ రంగంలో అభివృద్ధి కనబడని కారణంగా ఈ రంగానికి మరింత ఊపునిచ్చేందుకు రైతులకు పిఎం కిసాన్ సమ్మాన్ పథకం కింద ఇచ్చే సాయాన్ని పెంచవచ్చని కూడా భావిస్తున్నారు. అయితే ఎన్నికల వేళ ప్రభుత్వంపై ఎలాంటి ప్రతికూల ప్రభావం పడని విధంగా, అలాగే ప్రజల చేతిలో మరింత సొమ్ము ఉండేలా చూడడానికి వీలుగా నిర్మలా సీతారామన్ మధ్యంతర బడ్జెట్‌లోప్రతిపాదనలు చేసే అవకాశం ఉంది.

# ఫ్రీ 5జి సేవలు ఇక లేనట్లే!

- త్వరలోనే చార్జీలు వసూలు చేయనున్న జియో, ఎయిర్‌టెల్

ముంబయి : ఖర్చులను తట్టుకోవడం కోసం టెలికాం రంగ సంస్థలు టారిఫ్‌లను పెంచడానికి సిద్ధమవుతున్నాయి. రిలయన్స్ జియో, ఎయిర్ టెల్ ప్రీమియం కస్టమర్లకు ప్రస్తుతం అందించే తమ అన్‌లిమిటెడ్ ఫ్రీడేటా ప్లాన్‌లను ఆపేసే అవకాశం ఉంది. ఆదాయం పెంపునకు ఈ ఏడాది జూన్‌నుంచి 4 జితో పోలిస్తే 5 జి సేవలకు కనీసం 5–10శాతం ఎక్కువ చార్జి విధించవచ్చని టెలికాం రంగ నిపుణులు చెబుతున్నారు. టెలికాం కంపెనీలు 5జి నెట్‌వర్క్ కోసం భారీగా పెట్టుబడి పెట్టాయి.ఈ ఖర్చును రాబట్టుకోవడానికి 2024 సెప్టెంబర్ త్రైమాసికంలో రెండు టెలికాం ఆపరేటర్లు మొబైల్ టారిఫ్‌లను కనీసం 10 శాతం పెంచాలని భావిస్తున్నట్లు సమాచారం. కస్టమర్లను 5జికి అలవాటు చేయడానికి, ఇప్పటికే ఉన్న వినియోగదారులను ఆకర్షించడం కోసం ఈ రెండు కంపెనీలు 5జి అన్‌లిమిటెడ్ డేటా ఆఫర్లతో పాటుగా 4జి ధరలకే 5జి డేటాను అందిస్తున్నాయి. జనం 5జికి అలవాటు పడినందున టెలికాం కంపెనీలు మానిటైజేషన్‌పై దృష్టిమరల్చినట్లు నిపుణులు చెబుతున్నారు.ఈ రెండు సంస్థలు త్వరలోనే 5జి కోసం ప్లాన్‌లను ప్రకటించవచ్చని జెఫ్రీస్ ఓ రిసెర్చ్ నోట్‌లో తెలియజేసింది. ఎయిర్‌టెల్, జియో 5జి రేట్లు 4జికంటే దాదాపు 10 శాతం ఎక్కువగా ఉండొచ్చని పేర్కొంది. అలాంటి ప్లాన్లకు అదనంగా 30– 40 శాతం డేటాను జోడించి మార్కెట్ షేరును పెంచుకుని లాభాలను పొందవచ్చని తెలిపింది. తగిన సమయంలో చార్జీలు పెంచడానికి వెనకాడబోమని ఎయిర్‌టెల్ మేనేజింగ్ డైరెక్టర్ గోపాల్ విట్టల్ గతంలో చెప్పారు. ప్రతి కస్టమర్‌నుంచి వచ్చే నెలవారీ సగటు ఆదాయాన్ని ప్రస్తుతం ఉన్న రూ.200 నుంచి రూ.250కు పెంచుకుంటామని ప్రకటించారు. జియో, ఎయిర్‌టెల్‌కు కలిపి ఇప్పటికే 12.5 కోట్ల మంది 5జి యూజర్లు ఉన్నారు. 2024 చివరి నాటికి 20 కోట్లకు చేరుకుంటుందని అంచనా.




# 2023లో 21 శాతం తగ్గిన వాహన ఎగుమతులు

న్యూఢిల్లీ : గత ఏడాది వాహన ఎగుమతులు 21 శాతం తగ్గినట్లు 'వాహన తయారీదార్ల సమాఖ్య( ఎస్ఐఎఎం) వెల్లడించింది. విదేశీ మార్కెట్లలో ఆర్థిక, భౌగోళిక రాజకీయ సంక్షోభాలు కొనసాగుతుండడమే దీనికి కారణమని పేర్కొంది. 2022లో 52,04,966 యూనిట్ల వాహనాలు ఎగుమతి కాగా,గత ఏడాది అవి 42,85,809 యూనిట్లకు పరిమితమయ్యాయని తెలిపింది. కాగా ప్రయాణ వాహనాలు 6,44,842 యూనిట్ల నుంచి 5 శాతం పెరిగి 6,77, 956కు చేరాయి.అయితే ద్విచక్ర వాహన ఎగుమతులు వార్షిక ప్రాతిపదికన 20 శాతం తగ్గి32,43,673 యూనిట్లకు పడిపోయాయి.ఇక 2022లో 88,305 యూనిట్ల వాణిజ్య వాహనాలు విదేశాలకు ఎగుమతి కాగా,ఆ సంఖ్య 2023లో 68,473కు పడిపోయింది.మరో వైపు త్రీవీలర్ వాహనాలు 30 శాతం తగ్గి 4,7,178 యూనిట్ల నుంచి 2,91, 919 యూనిట్లకు చేరాయి. 2023 లో కొత్త మోడళ్ల విడుదల, దక్షిణాఫ్రికా, గల్ఫ్‌ప్రాంతంలో డిమాండ్ పుంజుకోవడం వంటి కారణాలు ప్రయాణికుల వాహనాల్లో ఎగుమతులు పెరగడానికి దోహదపడ్డాయని సియామ్ డైరెక్టర్ జనరల్ రాజేశ్ మేనన్‌తెలిపారు.సరఫరా చెయిన్‌లో నెలకొన్న ఇబ్బందులు తొలగిపోవడం కూడా పెరుగుదలకు ఊతమిచ్చినట్లు వెల్లడించారు. ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్–డిసెంబర్ మధ్య మారుతీ సుజుకి అత్యధికంగా 2,02,786 యూనిట్లను ఎగుమతి చేసినట్లు వెల్లడించారు. అదే సమయంలో కియా ఇండియా ఎగుమతులు 33,872 యూనిట్లనుంచి 47,792 యూనిట్లకు పెరిగాయి. నిస్సాన్ 31,678 యూనిట్లు, హోండా కార్స్ 20, 262 యూనిట్లు ఎగుమతి చేశాయి.

# రుణమాఫీ పై ప్లాన్ ఏ, ప్లాన్ బీ



హైదరాబాద్, జనవరి 16, : రైతు రుణమాఫీ ఎలా చేయాలనే దానిపై రేవంత్ సర్కార్ తర్జనభర్జన పడుతోంది. వైఎస్ రాజశేఖరరెడ్డి మాదిరి సింగిల్ స్ట్రోక్‌లో రుణమాఫి చేయడమా? లేక రైతుల అప్పులకు బ్యాంకు గ్యారంటీ ఇవ్వడమా అనే దానిపై కసరత్తు మొదలు పెట్టింది. ఏదిఏమైనా సరే ఎన్నికలకు ముందు ఇచ్చిన రుణమాఫీ హామీని కచ్చితంగా అమలు చేసి తీరాల్సిందననే పట్టుదలతో ఉన్నారు రేవంత్. రుణమాఫీ అమలు కోసం సర్కార్ ముందున్న ఆప్షన్స్ ఏంటనేది ఇప్పుడు ఇంట్రెస్టింగ్‌గా మారింది.తెలంగాణలో రేవంత్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నెల రోజులైంది. ఇప్పటికే ప్రజా పాలనలో ఐదు గ్యారంటీలకు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించింది సర్కార్. రాష్ట్ర వ్యాప్తంగా కోటి 25 లక్షల దరఖాస్తులు వచ్చాయి. వీటిల్లో రుణమాఫీ కోసం సైతం రైతులు భారీగా దరఖాస్తు చేసు కున్నారని సమాచారం. రుణ మాఫీ కోసం వచ్చిన దరఖాస్తులను షార్ట్ లిస్టు చేస్తున్న రేవంత్ సర్కార్ రుణమాఫీ అమలుపై ఫోకస్ పెట్టింది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో రెండు లక్షల రూపాయల రుణమాఫి చేస్తామని హామీ ఇచ్చింది. దీన్ని అమలు చేయాలంటే.. దాదాపు 30 వేల కోట్ల రూపాయలకు పైగా నిధులు అవసరమని అధికారుల అంచనా. దీంతో ఎలా ముందుకు వెళ్లాలన్న దానిపై సీఎం రేవంత్ రెడ్డి ఫోకస్ పెట్టారు.రుణమాఫీపై సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే బ్యాంకర్లతో మాట్లాడారని తెలిసింది. ఒకేసారి మొత్తం రుణమాఫీ చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. దీని కోసం.. రెండు ఆప్షన్లు ఆలోచనలో ఉన్నట్లు టాక్. ఒకటి.. గతంలో వైఎస్ఆర్ హయాంలో చేసినట్టు ఒకే విడతలో రుణమాఫీ చేయడం. ఇలా చేయాలంటే ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేసి కార్పొరేషన్ పేరు మీద రుణం తీసుకోవాలి. గతంలో కేసీఆర్ సర్కార్.. కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ భగీరథ, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలకు ప్రత్యేక కార్పోరేషన్లు ఏర్పాటు చేసి.. బ్యాంకుల నుంచి ఇలాగే రుణాలు తీసుకుంది. ఇదే ఫార్ములాను రుణమాఫీ కోసం అమలు చేయాలని భావిస్తున్నట్టు తెలు స్తోం ది.అయితే.. బ్యాంకులు అప్పులు ఇచ్చే ముందు.. తిరిగి ఎలా తీరు స్తారని అడుగుతాయి. రుణమాఫీ చేస్తే రైతుల నుంచి తిరిగి వసూలు చేసే పరిస్థితి ఉండదు. దీనికోసం ప్రభుత్వం ప్రత్యేకంగా సెస్‌ల రూపంలో నగదును రుణమాఫి కార్పొరేషన్‌కు ఇవ్వనుంది. ఇలా చేస్తే బ్యాంకులు కూడా సాను కూలంగా స్పందించే అవకాశం ఉంది. ఇలా రుణం పుడితే 30 వేల కోట్ల రూపాయలను నాలుగేళ్ళల్లో ఈఎంఐల రూపంలో ప్రభుత్వం చెల్లించేలా రేవంత్ సర్కార్ ప్లాన్ చేసుందని సమాచారం. దీంతో ఏకకాలంలో రుణమాఫీ చేయడం ఈజీ అవుతుంది. గతంలో ఏపీలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రుణమాఫీ కోసం రైతు సాధికార సంస్థను ఏర్పాటు చేసి దాని ద్వారా రుణమాఫీ చేసిన అనుభవాన్ని కూడా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పరిగణలోకి తీసుకుంది. ఒకవేళ 30 వేల కోట్ల అప్పు ఏకకాలంలో పుట్టకపోతే అప్పుడు ప్లాన్ బి ని రెడీ చేస్తోందని సమా చారంఇక, గత కేసీఆర్ ప్రభుత్వం లక్ష రుణమాఫీ చేస్తామని హామి ఇచ్చింది. అయితే అది సకాలంలో చేయకపోవడంతో పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి, రుణమాఫీపై బ్యాంకులకు గ్యారంటీ ఇచ్చి విడతల వారిగా రుణమాఫీ చేసింది. మొత్తం లక్ష రుణమాఫీకి సంబం ధించి19 వేల కోట్లు ఉండగా ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందు 13 వేల కోట్ల వరకు రుణ మాఫీ జరిగింది. ఎస్.ఎల్.బీ.సి. ద్వారా ప్రభుత్వం ప్రత్యేక పర్యవేక్షణ చేయనందుకు బ్యాంకులు.. ఇష్టా రీతిగా రుణమాఫీ చేశాయి. ఒక్కో బ్యాంక్ ఒక్కో తీరున 25 వేల నుంచి 80 వేల వరకు రుణమాఫీ చేశాయి. దీంతో రుణమాఫీ పూర్తి కాకపోవడంతో బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు వ్యతిరేకతను మూటగట్టుకుంది. అదే సమయ ంలో రైతులపై కొంత వడ్డీ భారం కూడా పడింది. పాత అప్పు తీరకపోవడం వల్ల కొత్త రుణాలు పుట్టకపోవడం వంటి గడ్డుపరిస్థితిని రైతులు ఎదుర్కోవాల్సి వచ్చిం దిమ రోసారి గ్యారంటీ ద్వారా రుణమాఫీ చేయాల్సిన పరిస్థితే వస్తే గత అను భవాలను దృష్టిలో పెట్టుకుని జాగ్రత్తగా ముందుకు వెళ్లాలని.

# పదవులకు వేళాయెరా...



హైదరాబాద్, జనవరి 16,:తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ఆ పార్టీ నేతల్లో జోష్ కనిపిస్తోంది. నాయకులను నామినేటెడ్ పోస్టులు ఊరిస్తున్నాయి. ఈ క్రమంలోనే కాంగ్రెస్ పార్టీ నామినేటెడ్ పదవుల భర్తీపై దృష్టిపెట్టింది. పార్టీని నమ్ముకుని ఏళ్ల తరబడి కష్టపడిన వారికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు ప్రచారం జరుగుతోంది. తొలి విడతగా పది మందికి అవకాశం కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ ఏర్పాట్లు చేస్తోంది. సంక్రాంతి పండుగ తర్వాత ఆయా పదవులు దక్కిన నేతల పేర్లను అధికారికంగా ప్రకటించనున్నట్లు సమాచారం. లోక్ సభ ఎన్నికల్లోపు నామినేటెడ్ పదవులు భర్తీ చేయాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. పార్టీ కోసం కష్టపడిన వారికి అవకాశం ఇవ్వాలని హైకమాండ్ నిర్ణయించినట్టు పార్టీ వర్గాలు చెప్తున్నాయి. తద్వారా లోక్ సభ ఎన్నికల్లో పార్టీ నేతలను ప్రోత్సహించినట్లు ఉంటుందని, ఐదేళ్ల పాటు పార్టీని పటిష్టంగా ఉంచేందుకు ఈ పదవులు ఉపయోగపడతాయని కాంగ్రెస్ భావిస్తోంది. అందులో భాగంగా ఇప్పటికే 10 నుంచి 15 మందితో ఓ లిస్టును తయారు చేసినట్టు కాంగ్రెస్ కీలక నేత ఒకరు తెలిపారు. నామినేటెడ్ పదవుల ఎంపికపై శుక్రవారం రాత్రి కీలక సమావేశం జరిగింది. సీఎం రేవంత్ రెడ్డి, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షి తదితరులు ఎమ్మెల్సీలు, నామినేటెడ్ పదవులకు సంబంధించి కసరత్తు చేసినట్టు చెప్పారు. కేసీ వేణుగోపాల్‌తో భేటీ సందర్భంగా ఆ లిస్టును సీఎం రేవంత్, దీపాదాస్ అందజేశారని తెలుస్తున్నది. ఆ లిస్టుపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీలతో చర్చించి ఫైనల్ చేస్తారని పార్టీ వర్గాలు చెప్తున్నాయి.పదవుల జాబితాలో తమ పేరు ఉందో లేదో తెలుసుకునేందుకు కొందరు నేతలు ప్రయత్నం ముమ్మరం చేశారు. ఎమ్మెల్సీ, నామినేటెడ్ పదవుల కోసం రాష్ట్ర సచివాలయం, గాంధీభవన్ చుట్టూ ఆశావహులు తిరుగుతున్నారు. సీఎం, మంత్రులకు విజ్ఞప్తులు చేస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 54 కార్పొరేషన్ల చైర్మన్లు, ఆరు ఎమ్మెల్సీలు, మరో ఆరు మంత్రి పదవులు భర్తీ చేయాల్సి ఉన్నది. ఎమ్మె ల్సీ పదవుల కోసం సీనియర్ నేతలు షబ్బీర్ అలీ, మధుయాష్కీగౌడ్, జగ్గారెడ్డి వంటి వారు ప్రయత్నాలు చేస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. అలాగే ఎమ్మెల్యే టికెట్ దక్కని అద్దంకి దయాకర్ వంటి నేతలకు అధిష్ఠానం ఎమ్మె ల్సీ హామీ ఇచ్చింది. దీంతో ఆరు ఎమ్మెల్సీ స్థానాలకు పోటీ తీవ్రంగా నెలకొంది. వీటికి తోడు పార్టీకి చెందిన ఆర్గనైజేషన్ల చైర్మన్లు, పార్టీ అనుబంధ విద్యార్థి సంఘాల నేతలు నామినేటెడ్ పదవుల కోసం ఎదురు చూస్తున్నారు. ఎమ్మెల్యే టికెట్లను వదులుకున్న తమకు తొలి విడతలోనే అవకాశం దక్కుతుందని కొందరు నేతలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ అధికారంలో లేకపోయినప్పటికీ చాలా మంది ఏళ్ల తరబడి పార్టీనే అంటిపెట్టుకొని ఉన్నారు. పార్టీ కోసం నిరంతరం కృషి చేశారు. అలాంటి నేతలకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని అధిష్ఠానం భావిస్తున్నట్టు సమాచారం. గత ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కష్టపడిన వారికి మాత్రమే ఇవ్వాలనేది అధిష్ఠానం ఉద్దేశమని ప్రచారం జరుగుతోంది. పార్టీలోనే ఉంటూ పార్టీని దెబ్బతీసేందుకు ప్రయత్నించిన వారిని, ఎన్నికల సమయంలో పార్టీ మారే ఆలోచన చేసిన వారిని పక్కన పెట్టాలని భావిస్తున్నట్టు తెలిసింది.

## ఓవర్సీస్ లో హనుమాన్ చెడుగుడు



ప్రశాంత్ వర్మ, తేజా సజ్జా కాంబినేషన్ లో వచ్చిన తెలుగు సూపర్ హీరో మూవీ హనుమాన్ ప్రపంచ వ్యాప్తంగా సత్తా చాటుతోంది. ఏకంగా 11 భాషలలో ఈ చిత్రాన్ని రిలీజ్ చేశారు. ఇంగ్లీష్ వెర్షన్ కూడా ఇతర దేశాలలో అందుబాటులో ఉన్నట్లు తెలుస్తోంది. సంక్రాంతి రేసులో సాలిడ్ సక్సెస్ అందుకున్న చిత్రంగా ఇప్పటికే హనుమాన్ టాప్ చైర్ లో ఉంది. వంద కోట్ల గ్రాస్ ని క్రాస్ చేసినట్లు తెలుస్తోంది. ఇక ఓవర్సీస్ లో కూడా హనుమాన్ సత్తా చాటుతోంది. స్టార్ హీరోల సినిమాలకి ఏ మాత్రం తీసిపోకుండా కలెక్షన్స్ ప్రభంజనం సృస్తోంది. ఇప్పటి వరకు ప్రపంచ వ్యాప్తంగా 3.03 మిలియన్ డాలర్ల కలెక్షన్స్ ని హనుమాన్ సొంతం చేసుకొని సరికొత్త రికార్డ్ ని క్రియేట్ చేసింది. చిన్న హీరోల సినిమాలలో ఇంత వేగంగా 3 మిలియన్ డాలర్లు కలెక్ట్ చేసిన చిత్రంగా రికార్డ్ సృష్టించింది. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు అన్ని వర్గాల వారికి నచ్చే విధంగా హనుమాన్ కాన్సెప్ట్ ఉండటంతో ఫ్యామిలీతో కలిసి మూవీ చూడటానికి ఇష్టపడుతున్నారు. దీంతో కలెక్షన్స్ రోజు రోజుకి పెరుగుతున్నాయి. నార్త్ అమెరికాలో ఇప్పటి వరకు 20.78 కోట్ల గ్రాస్ ని హనుమాన్ వసూళ్లు చేసింది. ఇక యూకే, ఐర్లాండ్ లో 1.56 కోట్ల గ్రాస్, ఆస్ట్రేలియాలో 1.4 కోట్లు, యూఏఈ, గల్ఫ్ దేశాలలో 1.1 కోట్లు, రెస్ట్ ఆఫ్ వరల్డ్ లో 70 లక్షల గ్రాస్ కలెక్ట్ అయ్యింది. ఓవరాల్ గా ఇండియన్ కరెన్సీలో 25.54 కోట్ల గ్రాస్ ని హనుమాన్ సొంతం చేసుకుంది. గుంటూరు కారం సినిమా కూడా ఓవర్సీస్ లో ఈ స్థాయిలో కలెక్షన్స్ ని ఇంకా సాధించలేదని తెలుస్తోంది.

## 'యానిమల్'ను తప్పుగా అర్థం చేసుకున్నాను: అనురాగ్



విజయవంతమైన చిత్రాలలో ఒకటిగా నిలిచింది. అయితే ఈ సినిమాపై తీవ్రమైన క్రిటిసిజం దుమారం రేపింది. హింస, స్త్రీ విద్వేషం, రక్తపాతం వంటి అంశాలను తీవ్రంగా విమర్శించారు. యానిమల్ లో పాజిటివ్ అంశాల కంటే నెగెటివ్ అంశాలపై ఎక్కువగా చర్చించారు. చాలా మంది సెలబ్రిటీలు ఇష్టానుసారం కామెంట్లు చేసారు. కానీ వారంతా యానిమల్ కి ఫ్రీ పబ్లిసిటీలో తమకు తెలియకుండానే సహకరించారు. అసాధారణ విజయం రూపంలో అందరికీ సందీప్ రెడ్డి వంగా జవాబు ఇచ్చాడు. ఇక సందీప్ రెడ్డి వంగా పైనా అతడి చిత్రంపైనా నోరు జారిన ఫిలింమేకర్స్ లో అనురాగ్ కశ్యప్ కూడా ఉన్నారు. అయితే యానిమల్ సాధించిన అసాధారణ విజయం నేపథ్యంలో అతడు ఒకటికి రెండు సార్లు సినిమాని చూశాక.. తాను తప్పుగా అర్థం చేసుకున్నానని క్షమాపణ కూడా కోరాడు. అనురాగ్ కశ్యప్ ఇటీవల దర్శకుడు సందీప్ రెడ్డి వంగాతో తన సమావేశం నుండి ఒక ఫోటోని సోషల్ మీడియాలో షేర్ చేసారు. అతడిని అత్యంత తప్పుగా అర్థం చేసుకుని తీర్పు చెప్పారని తనను దూషించారని అంగీకరించారు. సందీప్ అత్యంత నిజాయితీపరుడు.. బలహీనుడు.. మనోహరమైన మానవుడు! అని కూడా కీర్తించాడు. ఇన్‌స్టాగ్రామ్‌లో సందీప్‌తో ఉన్నప్పటి కొన్ని ఫోటోలను షేర్ చేసి ఇలా రాసాడు. "సందీప్ వంగాతో ఒక గొప్ప సాయంత్రం గడిపాను. ప్రస్తుతం చాలా తప్పుగా అర్థం చేసుకున్న, తీర్పు ఇవ్వబడిన .. దూషించబడిన చిత్రనిర్మాత. నా దృష్టిలో అతడు అత్యంత నిజాయితీపరుడు, బలహీనుడు, మనోహరమైన మానవుడు" అని రాసారు. తాను సందీప్‌ని కలవాలని ఎదురు చూసానని యానిమల్‌ని చూసి నప్పటి నుండి సినిమా గురించి ప్రశ్నలు అడగా లనుకున్నానని చెప్పాడు. 2023లో అత్యంత వివాదాస్పదమైన సినిమాల్లో ఒకదాన్ని తాను రెండుసార్లు చూశానని ఒప్పుకున్నాడు. నేను నిజంగా ఎఫ్ ఇవ్వను! అతని గురించి లేదా అతని చిత్రం గురించి ఎవరైనా ఏమనుకుంటున్నారో కానీ నేను ఆ వ్యక్తిని కలవాలనుకున్నాను.. నాకు ప్రశ్నలు ఉన్నాయి.. నేను నిజంగా రెండుసార్లు చూసిన అతడి చిత్రం గురించి నేను అడిగిన ప్రతిదానికీ అతడు సమాధానం ఇచ్చాడు. ఓపికగా ఉన్నందుకు ధన్యవాదాలు. నేను యానిమల్‌ని మొదటిసారి చూసినప్పటి నుండి 40 రోజులు అయింది.. రెండవసారి చూసినప్పటి నుండి 22 రోజులు పూర్తయింది ఇప్ప టికి. చాలా కాల తర్వాత హిందీ సినిమా అతిపెద్ద గేమ్ ఛేంజర్ .. దాని ప్రభావాన్ని తిరస్కరించలేని చిత్రం. అన్నింటినీ తన దారిలోకి తెచ్చుకునే ఫిలింమేకర్ సందీప్ వంగాతో గొప్ప సాయంత్రం గడి పాను"అని కశ్యప్ అన్నారు. యానిమల్‌లో రణబీర్, రష్మిక మందన్న, త్రిప్తి డిమ్రీ, అనిల్ కపూర్, బాబీ డియోల్ నటించారు. ఈ సినిమాకి క్రిటిక్స్ నుంచి ప్రశంసలు వచ్చినా కొన్ని విషయాల్లో విమర్శలు ఎదురయ్యాయి.

## వెండితెరపై పండగ శోభ


ఏడాదంతా ఎదురుచూసే సంక్రాంతి పండుగ రానే వచ్చింది. పిల్లలు, పెద్దలతో లోగిళ్లన్నీ నిండిపోయాయి. ఊరంతా పండుగ వాతావరణం కనిపిస్తోంది. వెండితెరపై కూడా ఈ పండుగ ప్రతిబింబించేలా ఎన్నో సినిమాలు ప్రేక్షకులను అలరించాయి. భోగి మంటలు, కబడ్డీ పోటీలు, గాలి పటాలు ఎగరవేయడం, ముగ్గుల పోటీలు, హరిదాసు కీర్తనలు, పాడి, పంటలను ఇళ్లకు చేర్చుకోవడం ఇలా సంక్రాంతి పండగకి అనుసంధానంగా ఎన్నో సన్నివేశాలు పలు సినిమాల్లో కనిపించాయి. సంక్రాంతి పండుగ సందర్భంగా సాంప్రదాయ వస్త్రధారణలు, ఎద్దుల పోటీలు, కోడి పందేలను తమ సినిమాల్లో తప్పక జొప్పించేవారు చాలా మంది దర్శక, నిర్మాతలు. ఇక పండగ సందర్భంగా ఆడి, పాడిన పాటలు, నృత్యాలు సినిమాలో ప్రత్యేక ఆకర్షణ కూడా నిలిచాయి.

సంక్రాంతి పండగ, ప్రకృతి నేపథ్యంలో జరుపుకునే పెద్ద పండగ. వ్యవసాయం ఇతివృత్తంగా తెలుగు చిత్రసీమపై ఆనాటి నుండి నేటి వరకు అనేక చిత్రాలు వచ్చాయి. గతంలో ఈ ఒరవడి ఎక్కువగా ఉండేది. ఎన్‌టీఆర్, నాగేశ్వరరావు, కృష్ణ, శోభన్‌బాబు, కృష్ణంరాజు ఇలా ఆ తరం నటీనటులు తమ సినిమాల్లో సంక్రాంతి పండగ వాతావరణం ఉండేలా చూసుకునే వారనడం అతిశయోక్తి కాదు.

వెండితెరపై సంక్రాంతి శోభ మొదలైంది 1949 నుండి అని చెప్పవచ్చు. ఆ ఏడాది వచ్చిన 'రక్ష రేఖ' చిత్రంలో 'గంగమ్మా! గంగమ్మా! పాలవెల్లి పొంగళ్లు, కమ్మ పాయసాలు పొంగే ఆరగింపు గంగమ్మ తల్లి..' అంటూ పండగ సందర్భంగా వచ్చే పాట ఉంది. అలాగే 1952లో 'సంక్రాంతి' అనే సినిమాలో 'జేజేలమ్మా జేజేలు.. సంక్రాంతి లక్ష్మికి జేజేలు..' అనే పాట అప్పట్లో విశేష ఆదరణ చూరగొంది. 1953లో వచ్చిన 'నా ఇల్లు' చిత్రంలో 'గొబ్బిళ్లో గొబ్బిళ్లో వచ్చేనమ్మా సంక్రాంతి..' అనే పాటలో సంక్రాంతి శోభను వర్ణించారు.



'ఉండమ్మా బొట్టు పెడతా' చిత్రంలో 'రావమ్మా మహాలక్ష్మీ రావమ్మా..' అంటూ సాగే పాటలో సంక్రాంతి వాతావరణాన్ని, విశిష్టతను వర్ణించారు.





'ఏటేటా వస్తుంది సంక్రాంతి పండగ, బీదసాదలకెల్లా ప్రియమైన పండగా ఈనాటి సంక్రాంతి అసలైన పండగ, కష్టజీవులకది ఎంతో కన్నుల పండగ' అంటూ 'మంచి రోజులు వచ్చాయి' సినిమాలో నాగేశ్వరరావు ఆలపించిన యుగళ గీతం పండగ నేపథ్యాన్ని ప్రతిబింబిస్తుంది. కష్టజీవులకి, రైతులకి ఈ పండగ ఎంత ముఖ్యమైనదో ఈ పాటలో వివరించారు.



నాగేశ్వరరావు, కృష్ణ ప్రధాన పాత్రల్లో వచ్చిన 'ఊరంతా సంక్రాంతి' సినిమాలో 'సంబరాల సంకురాత్రి, ఊరంతా పిలిచింది..' అంటూ నాగేశ్వరరావు, జయసుధ, కృష్ణ, శ్రీదేవి జంటలు ఆడి పాడే యుగళగీతం పండగ శోభను కళ్ల ముందుంచుతుంది.

కృష్ణ హీరోగా వచ్చిన 'భోగి మంటలు' చిత్రంలో 'భోగుల్లో భోగుల్లో భోగ భాగ్యాల భోగుల్లో, భోగి మంటల భోగుల్లో.. ' అంటూ సాగే పాటలో పండగ వాతావరణం, అనుబంధాల గురించి చూపించారు.

కుటుంబ సభ్యులు, అక్కాచెల్లెళ్లు ఒక చోట చేరి సంబరాలు చేసుకునే ఈ సంక్రాంతి పండుగనాడు అనుబంధాలు, ఆత్మీయతలు వెల్లివిరిసేలా కనువిందు చేసిన ఎన్నో పాటలు వెండితెరపై అలరించాయి.

మోహన్‌బాబు హీరోగా వచ్చిన 'సోగ్గాడి పెళ్లాం' చిత్రంలో 'సంక్రాంతి వచ్చిందే తుమ్మెద, సరదాలు తెచ్చిందే తుమ్మెద..' పాట ఇప్పటికీ ప్రేక్షకుల నాలుకలపై నాట్యమాడుతుంది.

ఈ తరం హీరోల సినిమాల్లో పండుగ శోభ తగ్గిందనే చెప్పాలి. కమర్షియల్ సినిమాలు, పాన్ ఇండియా చిత్రాలు ఇబ్బడిముబ్బడిగా తెరకెక్కుతున్న ప్రస్తుత తరుణంలో అడపాదడపా కొంతమంది హీరోల చిత్రాల్లోనే పండుగ నేపథ్యాన్ని తెరకెక్కిస్తున్నారు.

శర్వానంద్ ప్రధాన పాత్రలో నటించిన 'శతమానం భవతి' చిత్రంలో 'హైలో హైలెస్సా' అంటూ సాగే పాటలో సంక్రాంతి పండగ వాతావరణాన్ని చాలా అందంగా చూపించారు. 'శ్రీకారం' చిత్రంలో కూడా 'సంక్రాంతి సందళ్లో..' అంటూ ఓ పాట చాలా అందంగా తెరకెక్కించారు.

బాలకృష్ణ కథానాయకుడిగా వచ్చిన 'రూలర్' చిత్రంలో కూడా సంక్రాంతి నేపథ్య గీతం తెరకెక్కించారు.

వెంకటేష్, స్నేహ ప్రధాన పాత్రల్లో వచ్చిన 'సంక్రాంతి' సినిమాలో 'డోలీ.. డోలీ.. డోలీ రే..'



అంటూ సాగే పాటలో కుటుంబమంతా కలసి ఆనందంగా సంక్రాంతి పండుగను జరుపుకోవడం చూపించారు.

రామ్‌చరణ్ హీరోగా 'గోవిందుడు అందరివాడేలే' చిత్రంలో కూడా సంక్రాంతి నేపథ్య సన్నివేశాలు చూపించారు. సంక్రాంతికి విడుదలైన నాగార్జున హీరోగా వచ్చిన 'నా సామిరంగ' చిత్రంలో కూడా పండుగ వాతావరణం తెరకెక్కించారు.



## ఓటిటిలో "అనిమల్" రిలీజ్ పై ట్విస్ట్..

బాలీవుడ్ సూపర్ స్టార్ రణబీర్ కపూర్ హీరోగా రష్మికా మందన్నా హీరోయిన్ గా మన టాలీవుడ్ దర్శకుడు సందీప్ రెడ్డి వంగ తెరకెక్కించిన సెన్సేషనల్ హిట్ చిత్రం "అనిమల్". మరి గత ఏడాది డిసెంబర్ లో రిలీజ్ అయ్యిన ఈ చిత్రం భారీ వసూళ్లు అందుకొని రణబీర్ సహా సందీప్ కెరీర్ లో రికార్డు గ్రాసర్ గా నిలిచింది. ఇక థియేట్రికల్ రన్ తర్వాత ఫైనల్ గా ఈ సినిమా ఓటిటిలో రిలీజ్ కి దగ్గరకి వస్తుంది. ఈ సినిమా హక్కులు నెట్ ఫ్లిక్స్ తీసుకోగా ఇందులో ఈ చిత్రం జనవరి 26న వస్తున్నట్టుగా టాక్ ఉంది. కానీ ఈ రిలీజ్ ఆపాలి అంటూ ఈ సినిమా నిర్మాణ సంస్థ సినీ 1 స్టూడియోస్ వారు కేసు వేసిన విషయం వైరల్ గా మారింది. అనిమల్ సినిమా నిర్మాణంలో తాము ఒక భాగం కానీ తమకి ప్రాఫిట్స్ పంచడంలో కానీ మరికొన్ని పనులు మాకు చెప్పకుండానే టి సిరీస్ వారు చేసారని అందుకే అనిమల్ ఓటిటి రిలీజ్ ఆపాల్సిందే అంటూ ట్విస్ట్ ఇచ్చారు. కానీ టి సిరీస్ తరపు న్యాయవాదులు మాత్రం ఈ సినిమా హక్కులని సినీ 1 వారు టి సిరీస్ కి 2.2 కోట్లకు వదులుకున్నారన్న విషయాన్ని దాచి ఇప్పుడు ప్రాఫిట్స్ వచ్చాయని అడుగుతున్నారని ఈ సినిమాకి వారికి సంబంధం లేదని సూచించారని తెలుస్తుంది. దీనితో ఢిల్లి హై కోర్ట్ వారు క్లారిటీ ఇవ్వాలని సినీ 1 సంస్థకి సూచించి ఈ కేసుని జనవరి 18కి వాయిదా వేసారట. దీనితో ప్రస్తుతానికి అనిమల్ ఓటిటి రిలీజ్ వాయిదా పడినట్టే అనిపిస్తుంది.



Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.